



# రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 254 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | శుక్రవారం 18 అక్టోబర్ 2024 | పేజీలు : 8 వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE - 254 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 18 FRIDAY SEPTEMBER 2024 | PAGES : 8 | Rs :2-00


## ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రెడ్‌కార్పెట్ ఆహ్వానం: సీఎం చంద్రబాబు




న్యూఢిల్లీ : పెట్టుబడి దారులకు ఆంధ్రప్రదేశ్ స్వర్గధామం అని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రెడ్ కార్పెట్ ఆహ్వానమంటూ స్వాగతించారు.ఏపీ ఇప్పుడు కొత్త అత్యుత్తమ విధానాలతో ఆహ్వానం పలుకుతోందన్నారు. ప్రధాని మోదీ అధ్యక్షతన చండీగఢ్‌లో ఎన్డీయే సీఎంల కౌన్సిల్ సమావేశం జరిగింది. ఏపీ నుంచి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్ , మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, గోవా, ఒడిశా, మణిపూర్, ఛత్తీస్‌గఢ్, సీఎంలు హాజరయ్యారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "ఆంధ్రప్రదేశ్ పూర్తిగా వ్యాపార అనుకూల రాష్ట్రం. కొత్త పాలసీ ఫ్రేమ్‌వర్క్ పరిశ్రమ అనుభవజ్ఞులతో రూపొందించాం. వ్యవస్థాపక స్ఫూర్తి, వ్యాపారాలను పెంపొందించడమే లక్ష్యం. దేశంలోనే అత్యుత్తమ వ్యాపార అనుకూల వ్యవస్థను నిర్మిస్తున్నాం. అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుందని హామీ ఇస్తున్నా. దేశంలో, ఏపీలో పెట్టుబడులకు ఇంతకంటే మంచి సమయం లేదు. ఈ ఉత్తేజకరమైన వృద్ధి ప్రయాణంలో మాతో సహకరించండి. వ్యాపార పరిధిలు, రాష్ట్ర సామర్థ్యం పరస్పరం విస్తరించుకునే అవకాశమిది. ఏపీలో నూతన పెట్టుబడుల కోసం ఎదురుచూస్తున్నాం" అని సీఎం చంద్రబాబు తెలిపారు.

## మందు బాబులకు షాక్ – మద్యం ధరల పెంపు, బీరు ఎంతంటే..!



అమరావతి: మందు బాబులకు షాక్ తగలనుంది. మద్యం ధరలు పెరగటం ఖాయంగా కనిపిస్తోంది. మద్యం ఆదాయం పెంచుకునేందుకు కసరత్తు జరుగుతోంది. మద్యం ధరలు పెంచాలని కొంత కాలంగా బ్రూవరీలు ప్రభుత్వం పైన ఒత్తిడి తెస్తున్నాయి.దాదాపుగా 15 శాతం వరకు ధరలు పెరగటం ఖాయమని సమాచారం. దీంతో బీర్ల ధరలు సైతం పెరగనున్నాయి. ఈ మేరకు వినియోగ దారుల పైన భారం పడేలా ప్రభుత్వం అధికారిక నిర్ణయానికి సిద్దం అవుతున్నట్లు సమాచారం.రాష్ట్రంలో 2 వేల 260 మద్యం దుకాణాలు, 1,171బార్లు, రెస్టారెంట్లు ఉన్నాయి. వీటితో పాటుగా పబ్బుల్లోనూ మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయి. సెప్టెంబర్ 30 వరకు 2 వేల 838 కోట్ల అమ్మకాలు జరగ్గా... అక్టోబర్ నెల ప్రారంభం నుంచి 11వ తేదీ వరకు రూ 1,100 కోట్ల మేర విలువైన బీర్ల ఉత్పత్తి కేంద్రాల (బ్రూవరీల)కు ప్రస్తుతం ప్రభుత్వం చెల్లిస్తున్న ధరలను 10-15శాతం మేర పెంచాలని.. తద్వారా మద్యం ధరలు పెంచేలా ప్రతిపాదనలు సిద్ధం అయ్యాయి. తెలంగాణలోని 6 బ్రూవరీల్లో ఏటా 88 కోట్ల లీటర్ల బీరు ఉత్పత్తి జరుగుతోంది. 12 బీర్లు ఉండే ఒక కేసుకు బేవరేజెస్ కార్పొరేషన్ లైట్ బీర్లకు రూ.289, స్ట్రాంగ్ బీర్లకు రూ.313 చెల్లిస్తున్నది.మద్యం దుకాణాలు ఒక్కో కేసు రూ.1,800 చొప్పున అమ్ముకుంటున్నాయి. తయారీ కేంద్రాల వద్ద సుమారు రూ.24కి లభించే ఒక బీరు.. వినియోగదారులకు వచ్చేసరికి రూ.150 అవుతుంది. అయితే, బ్రూవరీల నుంచి వచ్చిన ప్రతిపాదనల పైన అధికారులు కసరత్తు చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందించినట్లు తెలుస్తోంది. అయితే, గతంలోనూ ఇదే రకమైన ప్రచారం జరగ్గా, నాడు ప్రభుత్వం ఖండించింది. కానీ, ఇప్పుడు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మద్యం ఆదాయాన్ని అదనంగా మరో రూ.5,318 కోట్లకు పెరిగేలా ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. దీని పైన ప్రభుత్వం అధికారికంగా తమ నిర్ణయం వెల్లడించాల్సి ఉంది.

## 'పౌరసత్వ చట్టం 1953 సెక్షన్ 6ఎ'ను సమర్థించిన రాజ్యాంగ ధర్మాసనం



న్యూఢిల్లీ : పౌరసత్వ చట్టం-1955లోని సెక్షన్ 6ఎ రాజ్యాంగ బద్ధతను సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం నేడు సమర్థించింది. సీజేఐ డీవై చంద్రచూడ్, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ జేబీ పార్థీవాలా, జస్టిస్ మనోజ్‌మిశ్రాలతో కూడిన ధర్మాసనం నేడు 4:1 మెజార్టీతో తీర్పును వెలువరించింది.న్యాయమూర్తుల్లో జస్టిస్ పార్థీవాలా మాత్రమే ఇది రాజ్యాంగ విరుద్ధమంటూ భిన్నాభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.ఈసందర్భంగా చంద్రచూడ్ మాట్లాడుతూ.. "అక్రమ వలసలకు అస్సాం అకార్డ్ ఓ రాజకీయ పరిష్కారం. అదే సమయంలో సెక్షన్-6ఎ అనేది చట్టబద్ధమైన మార్గం. ఈ నిబంధనలు రూపొందించడానికి మెజార్టీతో కూడిన పార్లమెంటుకు శక్తి ఉంది. మానవీయ ఆందోళనలను పరిష్కరించడంతోపాటు.. స్థానికుల ప్రయోజనాలను కాపాడే సమతౌల్యత ఈ సెక్షన్‌కు ఉంది. ఇక దీనిలోని కటాఫ్ డేట్‌గా నిర్ణయించిన 1971 మార్చి 25 అనేది సరైనదే. ఎందుకంటే అప్పటికే బంగ్లాదేశ్ యుద్ధం ముగిసింది. బంగ్లాదేశ్ యుద్ధం నేపథ్యంలోనే ఈ సెక్షన్ తీసుకొచ్చిన విషయాన్ని ఇది చెబుతోంది. ఈ సెక్షన్ అంత ఎక్కువగా జనాభాను కలుపుకోలేదు.. మరీ తక్కువగాను విలీనం చేసుకోలేదు" అని పేర్కొన్నారు.పౌరసత్వ చట్టం-1955 సెక్షన్6ఎ ప్రకారం.. 1966 జనవరి నుంచి 1971 మార్చి 25లోపు అస్సాంకు వచ్చిన వలసదారులు పౌరసత్వం కోర వచ్చు. ఈ నిబంధనను 1985లో అస్సాం అకార్డ్ తర్వాత తీసుకొచ్చారు. అస్సాంలోకి బంగ్లాదేశ్ వలసలపై ఉద్యమించి నవారితో కేంద్రప్రభుత్వం చేసుకొన్న ఒప్పందమే ఇది. దీని చట్టబద్ధతపై అస్సాంలోని కొన్ని స్థానిక గ్రూపులు న్యాయస్థానంలో సవాలు చేశాయి. ఇది రాజ్యాంగ పీఠికకు విరుద్ధమని, పౌరహక్కుల ఉల్లంఘనగా పేర్కొంటూ రాజకీయ హక్కులను హరించడమేనని వాదించాయి.

## జార్ఖండ్‌లో కీలకంగా మారిన గిరిజనుల ఓట్లు..!




న్యూఢిల్లీ : జార్ఖండ్‌లో అధికారమే లక్ష్యంగా పార్టీలు ప్రయత్నాలు చేస్తోంది. జార్ఖండ్‌లో కీలకమైన గిరిజనుల ఓట్ల రాబట్టేందుకు వ్యూహాలు రచిస్తున్నాయి. రాబోయే అసెంబ్లీ ఎన్నికల ఫలితాన్ని నిర్ణయించడంలో గిరిజనేతర స్థానాలు కూడా ముఖ్యపాత్ర పోషిస్తాయని నివేదికలు సూచిస్తుండడంతో ప్రతి అవకాశం వినియోగించుకోవాలని చూస్తోన్నాయి.జార్ఖండ్‌లో నవంబర్ 13న మొదటి దశ, నవంబర్ 20న రెండో దఫా పోలింగ్ జరగనుంది. నవంబర్ 23న ఎన్నికల ఫలితాలు రానున్నాయి. బీజేపీతో పాటు మిగతా పార్టీలు కూడా గిరిజనుల ఓట్లపై దృష్టి సారించాయి.లోక్తంత్ర బచావో అభియాన్ (సేవ్ డెమోక్రసీ క్యాంపెయిన్), హక్కుల సంఘాల బృందం నేతృత్వంలో అక్కడ జార్ఖండ్ ఉద్యమం కొనసాగుతోంది. "అబువా జార్ఖండ్, అబువా రాజ్" (మా జార్ఖండ్, మా పాలన) నినాదం పోరాటం కొనసాగుతోంది. రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉన్న రాజకీయ పార్టీలు తమ డిమాండ్లను తమ మ్యానిఫెస్టోల్లో చేర్చాలని డిమాండ్ చేస్తున్నాయి. జార్ఖండ్ లో గణనీయమైన గిరిజన జనాభా ఉంది. వీరు అభ్యర్థుల గెలుపును నిర్ణయించడంలో కీలక పాత్ర పోషిస్తారు. జార్ఖండ్‌లోని 81 అసెంబ్లీ స్థానాల్లో మూడో వంతు కంటే ఎక్కువ 28 ఆదివాసీలకు రిజర్వ్ సీట్లుగా ఉన్నాయి.ఇటీవలి లోక్‌సభ ఎన్నికలలో మహాయుతి కూటమి గిరిజన నియోజకవర్గాలలో ఓడిపోయింది. అసెంబ్లీ ఎన్నికలలో దీన్నీ అధిగమించడానికి బీజేపీకి పెద్ద సవాల్ గా మారింది. 2011 జనాభా లెక్కల ప్రకారం జార్ఖండ్ జనాభాలో 26% గిరిజనులు ఉన్నారు. రాష్ట్రంలోని 24 జిల్లాల్లో 21 జిల్లాల్లో కనీసం లక్ష మంది ఉన్నారు. అత్యధిక జనాభా కలిగిన కమ్యూనిటీలలో సంతాల్‌లు ఉన్నారు. వీరి సంఖ్య 27.55 లక్షలుగా ఉంది. ఆ తర్వాత ఒరాన్‌లు (17.17 లక్షలు), ముండాలు (12.29 లక్షలు) ఉన్నారు.గిరిజనులు కనీసం 20% ఉన్న అసెంబ్లీ స్థానాలు 43 ఉన్నాయి. 22 స్థానాల్లో వారు జనాభాలో సగానికి పైగా ఉన్నారు. ప్రస్తుతం జేఎంఎం-కాంగ్రెస్- ఆర్‌జేడి కూటమి అధికారంలో ఉంది. గిరిజనులు అధికంగా ఉన్న 28 చోట్ల ఈ కూటమి 19 స్థానాల్లో విజయం సాధించింది. ఈసారి జేఎంఎం నేతృత్వంలోని కూటమి మళ్లీ గిరిజన స్థానాల్లో తన పనితీరును పునరావృతం చేయాలని భావిస్తోంది. ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ అరెస్టుతో లోక్‌సభ ఎన్నికలకు ముందు సానుభూతి లభించింది. దీంతో జేఎంఎం, కాంగ్రెస్ మొత్తం ఐదు ఎస్‌టి-రిజర్వ్‌డ్ పార్లమెంటరీ స్థానాలను గెలుచుకుంది.

## అగర్తలా- లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్ రైలుకు ప్రమాదం..

### పట్టాలు తప్పిన 8బోగీలు!



గువాహటి: అస్సాంలోని దిమా హసావో జిల్లాలో రైలు ప్రమాదం చోటుచేసుకుంది. లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పింది. అగర్తలా నుంచి ముంబయికి బయల్దేరిన ఈ రైలు ఇంజిన్‌తో పాటు ఎనిమిది బోగీలు పట్టాలు తప్పాయి.అస్సాంలోని దిబలోంగ్ స్టేషన్ వద్ద ఈ ఘటన చోటుచేసుకున్నట్లు సమాచారం.ఈ ఘటనలో ఎవరికీ ఏమీ కాలేదని రైల్వే అధికారులు వెల్లడించారు. ఈ మధ్యాహ్నం 3.55 గంటలకు జరిగిన ఈ రైలు ప్రమాదానికి కారణాలు ఇంకా తెలియరాలేదని చెప్పారు. పవర్ కార్, ఇంజిన్‌తో పాటు ఎనిమిది కోచ్‌లు పట్టాలు తప్పాయన్నారు. ఈ ఘటన గురించి సమాచారం అందగానే.. సహాయక బృందాలు చేరుకున్నాయని తెలిపారు. ఈ ఘటనతో లుమ్‌డింగ్-బాదర్‌పూర్ సింగిల్-లైన్ హిల్ సెక్షన్‌లో రైళ్ల రాకపోకలు నిలిపివేసినట్లు వెల్లడించారు.

## అమరావతిలో ఆమ్రపాలి ఎంట్రీ-మరో ముగ్గురు ఐఏఎస్ ల రిపోర్టింగ్..



అమరావతి: ఇప్పటివరకూ తెలంగాణలో ఉన్న నలుగురు ఐఏఎస్ అధికారులు కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖతో పాటు క్యాట్, తెలంగాణ హైకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో ఇవాళ ఏపీ సచివాలయానికి వచ్చారు.అమరావతి సచివాలయానికి వచ్చిన నలుగురు తెలంగాణ ఐఏఎస్ అధికారులు కాటా ఆమ్రపాలి, వాణీ ప్రసాద్, వాకాటి కరుణ, రోనాల్డ్ రాస్ .. ఇక్కడ సీఎస్ నీరభ్ కుమార్ ప్రసాద్ కు రిపోర్ట్ చేశారు. వీరికి త్వరలో పోస్టింగ్ లు ఇచ్చే అవకాశం ఉంది.తాజాగా ఏపీ, తెలంగాణకు చెందిన మొత్తం 11 మంది ఐపీఎస్, ఐఏఎస్ అధికారులకు గతంలో రాష్ట్ర విభజన సందర్భంగా ప్రత్యూష్ సిన్హా కమిటీ చేసిన కేటాయింపుల మేరకు సొంత రాష్ట్రాలకు వెళ్లిపోవాలని కేంద్ర సిబ్బంది వ్యవహారాలశాఖ ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఏపీలో పనిచేస్తున్న ఇద్దరు ఐఏఎస్ లు తెలంగాణకు, అలాగే తెలంగాణలో ఉన్న నలుగురు ఐఏఎస్ అధికారులు ఏపీకి రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. అలాగే పలువురు ఐపీఎస్ అధికారులు కూడా రాష్ట్రాలు మారాల్సి వచ్చింది.కేంద్రం ఆదేశాలపై వీరిలో పలువురు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. తమను ఇప్పుడు పనిచేస్తున్న రాష్ట్రాల్లోనే కొనసాగించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అయితే కేంద్రం ఆదేశాల తర్వాత కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్ (క్యాట్)ను ఆశ్రయించిన వీరికి నిరాశ తప్పలేదు. దీంతో తెలంగాణ హైకోర్టు కూడా అదే ఆదేశాలు పాటించాల్సిందేనని తేల్చిచెప్పేసింది. అసలు కేంద్రం చెప్పిన విధంగా రిపోర్ట్ చేసి ఆ తర్వాత తమ వద్దకు రావాలని కూడా హైకోర్టు సూచించింది. దీంతో వీరు కేంద్రం చెప్పినట్లుగానే రిపోర్టింగ్ చేస్తున్నారు.

## రూ.1200 కోట్ల కుంభకోణం దర్యాప్తులో కుట్ర..!

### మహిళా ఐపీఎస్‌పై సీబీఐ ఫోర్జరీ కేసు..!




ముంబయి: మహారాష్ట్రలోని ఓ మహిళా ఐపీఎస్ పై సీబీఐ కేసు నమోదు చేసింది. రూ. 1200 కోట్ల కుంభకోణానికి సంబంధించిన దర్యాప్తు వ్యవహారంలో ఆమె ఫోర్జరీ, నేరపూరిత కుట్రకు పాల్పడడమే అందుకు కారణంగా తెలుస్తోంది.ఈ విషయాన్ని సీబీఐ తాజాగా వెల్లడించింది.జల్‌గావ్ జిల్లాలోని భైచంద్ హీరాచంద్ రైసోనీ క్రెడిట్ సొసైటీ ఫిక్స్‌డ్ డిపాజిట్ల పేరుతో అనేకమందిని మోసం చేసింది. రూ. 1200 కోట్లకు పైగా కుంభకోణానికి పాల్పడింది. ఈ కుంభకోణం 2015లో వెలుగులోకి వచ్చింది. ఈ కేసు 2020లో సీబీఐకి బదిలీ అయింది. ఈ వ్యవహారానికి సంబంధించిన కేసులను దర్యాప్తు చేసిన సిట్‌కు ఐపీఎస్ అధికారిణి భాగ్యశ్రీ నవ్‌టకే నేతృత్వం వహించారు. ఈ క్రమంలోనే ఆమె దర్యాప్తులో ఎన్నో అవకతవకలకు పాల్పడినట్లు సీబీఐ పేర్కొంది.ఒకే రోజు ఒక్క నేరం కింద మూడు కేసులు నమోదు చేయడం.. కేసు కోసం హాజరుకాకుండానే ఫిర్యాదుదారుల సంతకాలను ఫోర్జరీ చేయడంలో అధికారిణి ప్రమేయం ఉన్నట్లు సీబీఐ విచారణలో తేలింది. దీంతో ఆమె నేరపూరిత కుట్రకు పాల్పడినట్లుగా దర్యాప్తు సంస్థ ఫిర్యాదులో ప్రస్తావించింది. ఈ పరిణామాల నేపథ్యంలో సీబీఐ కేసు నమోదు చేసింది.2020లో ఈ వ్యవహారానికి సంబంధించి కంపెనీ డైరెక్టర్లపై సీబీఐ కేసు నమోదు చేసింది. మరుసటి ఏడాది ప్రధాన నిందితుడు జితేంద్ర కందారేను పుణె పోలీసులు అరెస్టు చేశారు. అతడిపై విచారణ కొనసాగుతోంది.

## జమిలి ఎన్నికలకు జగన్ సిద్ధం..

### శ్రేణులకు దిశా నిర్దేశం!



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికలు పూర్తయి ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చి కేవలం 4 నెలలే అవుతుంది. అయితే ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రం మళ్లీ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పార్టీ శ్రేణులకు కీలక సూచనలు చేశారు.జమిలి ఎన్నికల పైన నేడు పార్టీ శ్రేణులతో మాట్లాడిన జగన్ జమిలి ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని తాజాగా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయాలని చెబుతూనే, జమిలి ఎన్నికలు వస్తాయని అంటున్నారని పార్టీ నేతలు సిద్ధంగా ఉండాలని వైయస్ జగన్ పేర్కొన్నారు. అన్ని కమిటీలు పూర్తిస్థాయిలో పనిచేయాలని, రాష్ట్రంలో సమస్యల పైన పోరాటాలు చేయాలని, చంద్రబాబు విధానాలపైన, రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు జరుగుతున్న అన్యాయాలపై ధర్నాలు, నిరసనలు తెలపాలని జగన్ సూచించారు .బాధితుల పక్షాన నిలవాలని అలా చేస్తే ప్రజల్లో మనకు మంచి స్పందన వస్తుందన్నారు. త్వరలోనే ఎన్నికలు జరుగుతాయి అన్న జోష్ తో ప్రతి ఒక్కరూ పని చేయాలని జగన్ సూచించారు. వైసిపి ముఖ్య నాయకులు, జిల్లా అధ్యక్షులు, అనుబంధ సంఘాల నేతలతో ఈరోజు జగన్ నిర్వహించిన సమావేశంలో జమిలి ఎన్నికలకు రెడీగా ఉండాలని చెప్పడం అందరిలోనూ ఆసక్తిని రేకెత్తించింది. ఇప్పటినుంచే ప్రజాక్షేత్రంలోకి వెళ్లి ప్రజా సమస్యల కోసం బలంగా పనిచేయాలని రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అంతా సిద్ధంగా ఉండాలని జగన్ చెప్పడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆసక్తిని రేకెత్తిస్తుంది.దాదాపు నెల రోజుల క్రితం జమిలి ఎన్నికలకు సంబంధించిన ప్రతిపాదనను కేంద్ర క్యాబినెట్ ఆమోదించింది. అప్పుడు జమిలి ఎన్నికలపైన ఏ విధమైన ప్రకటన చేయని జగన్ ఇప్పుడు పార్టీ సమావేశంలో జమిలి ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని సూచించడం ఆసక్తిని రేకెత్తిస్తుంది.మరోవైపు జమిలి ఎన్నికల పైన టిడిపి అధినేత ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. జమిలి ఎన్నికలకు దేశమంతా మద్దతు తెలపాల్సిన అవసరం ఉందని, ఏటా ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికలు రావడం వల్ల అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని పార్లమెంట్, అసెంబ్లీ, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే బాగుంటుందన్న అభిప్రాయాన్ని చంద్రబాబు కూడా వ్యక్తం చేశారు.జమిలి ఎన్నికలపైన కేంద్రకాబినెట్ ఆమోదం పొందిన తర్వాత చంద్రబాబు జమిలి ఎన్నికలు పెడితే నష్టం ఏమిటని ప్రశ్నించారు. జమిలి ఎన్నికలకు ఆయన తన సంపూర్ణ మద్దతుని తెలిపారు. ఇక మళ్లీ ఎన్నికలు 2029లో జరగాల్సి ఉండగా జమిలి ఎన్నికలు గనుక వస్తే 2027 ద్వితీయార్థంలోనే జరిగే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే ఇప్పటినుంచే ఎన్నికలకు సన్నద్ధం కావాలని వైయస్ జగన్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జమిలి ఎన్నికలకు జగన్ సేన సిద్ధమని సంకేతాలు ఇచ్చారు.

# ఎడిటోరియల్

## మరో మహా యుద్ధం!

మరో ఎన్నికల సమరానికి తెర లేచింది. మహారాష్ట్ర, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) మంగళవారం ప్రకటించింది. ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ తర్వాత దేశంలో అత్యధికంగా 288 అసెంబ్లీ స్థానాలున్న మహారాష్ట్రలో ఒకే విడతలో నవంబర్ 13న, మొత్తం 81 స్థానాలున్న జార?ండ్‌కు నవంబర్ 13, 20లలో రెండు విడతల్లో పోలింగ్ జరగనుంది. ఈ ఏడాది ప్రథమార్థంలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో వరుసగా మూడోసారి కేంద్రంలో బీజేపీ అధికారం చేపట్టినా, సొంతకాళ్ళపై సర్కారు నడపలేని పరిస్థితి. కాంగ్రెస్ సారథ్యంలోని ప్రతిపక్ష 'ఇండియా' కూటమికి ఇది కొంత ఊపు తెచ్చినా, తాజా హర్యానా ఎన్నికల్లో అనూహ్యంగా బీజేపీ ముచ్చటగా మూడోసారి గద్దెనెక్కడంతో బ్రేకులు పడ్డాయి. ఇక, ఇప్పుడీ మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికలతో ఎన్నికల గోదాలో ఈ ఏడాది ఆఖరి పంచ్ ఏ పార్టీది అవుతుందన్నది తేలనుంది. దేశానికి వాణిజ్య కూడలి లాంటి కీలకమైన మహారాష్ట్రలో బీజేపీ సారథ్య మహాయుతి కూటమికీ, శివసేన (ఉద్ధవ్ బాల్‌ఠాక్రే) – జాతీయవాద కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ – శరద్‌పవార్) – కాంగ్రెస్‌ల మహా వికాస్ ఆఘాడీ (ఎంవీఏ) కూటమికీ మధ్య పోరు రసవత్తరమే. 2019 లోక్‌సభ ఎన్నికల్లో 48 స్థానాలకు 41 గెలిచిన బీజేపీ – సేన కూటమి, 2024లో 17కే పరిమితమైంది. ఇంత దెబ్బ తగిలినా, కొన్ని నెలలుగా సంక్షేమ పథకాలు, హైవేలపై టోల్ ఫీ రద్దు లాంటి చర్యలతో మహాయుతి, సీఎం ఏక్‌నాథ్ శిండే రాష్ట్రంలో మళ్ళీ అధికారం నిలుపుకోవాలని చూస్తున్నారు. అయితే, రెండేళ్ళలో రెండు పార్టీలను చీల్చి అనైతిక కూటమితో బీజేపీ ప్రభుత్వ ఏర్పాటు చేశారనే ప్రజా భావన, అధికారపక్ష వ్యతిరేకత, నిరుద్యోగం, ప్రాంతాల మధ్య అభివృద్ధిలో అంతరాలు ప్రతిపక్షానికే అనుకూలిస్తాయని ఓ అంచనా. ఇక, స్థానిక పార్టీలైన శివసేన, ఎన్సీపీలు రెండుగా చీలాక ఎవరి సత్తా ఏమిటో నిరూపించుకొనేందుకు ఈ అసెంబ్లీ పోరు సిసలైన క్షేత్రస్థాయి పరీక్ష కానుంది. హర్యానాతో బీజేపీ పుంజుకుంటే, ప్రతిపక్ష కూటమిలో ఎక్కువ సీట్లు కోరి పెద్దన్న పాత్ర పోషించాలనుకున్న కాంగ్రెస్ వెనక్కు తగ్గాల్సిన పరిస్థితి. మోదీ, అమిత్‌షాలు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పర్యటిస్తున్న నేపథ్యంలో... విపక్ష కూటమి విభేదాలు మరిచి, సీట్ల సర్దుబాటులో పట్టువిడుపులు చూపి, తమ వ్యూహానికి పదును పెట్టుకోకుంటే చిక్కులు తప్పవు. జార?ండ్ అసెంబ్లీకి జేఎంఎంతో కలసి కూటమిగా పోటీ చేస్తున్నట్లు కాంగ్రెస్ ఇప్పటికే ప్రకటించింది. సీట్ల సర్దుబాటుపై ఇంకా తుది నిర్ణయం తీసుకోనప్పటికీ, ఇప్పటి దాకా చేసిన అభివృద్ధి పనులు తమను గెలిపిస్తాయని కూటమి నేతలు భావిస్తున్నారు. రెండు విడతల్లో జరగనున్న జార?ండ్ ఎన్నికలు ఆసక్తికరమైనవి. వాజ్‌పేయి హయాంలో 2000లో రాష్ట్రం ఏర్పాటైన నాటి నుంచి జార?ండ్‌లో జేఎంఎం అయిదేళ్ళ పూర్తి కాలం అధికారంలో కొనసాగడం ఇదే తొలిసారి. గతంలో ఆ పార్టీ అనేక పర్యాయాలు అధికారంలోకి వచ్చినా, ప్రతిసారీ మూణ్ణాళ్ళ ముచ్చటే అయింది. లోక్‌సభ ఎన్నికల్లో వచ్చిన ఊపును రాష్ట్రంలో కొనసాగించాలని 'ఇండియా' కూటమి ఉబలాటపడుతుంటే, హర్యానా ఫలితాల ఉత్సాహంతో ఈ గిరిజన రాష్ట్రంలో సరికొత్త సామాజిక సమీకరణాల ఆసరాగా అధికారంలోకి రావాలని బీజేపీ కూటమి భావిస్తోంది. ఖనిజ సంపద పుష్కలంగా ఉండే ఈ దక్షిణ బిహార్ ప్రాంతాన్ని ప్రత్యేక రాష్ట్రంగా చేయాలంటూ ఒకప్పుడు హేమంత్ తండ్రి, జేఎంఎం అధినేత శిబూ సోరెన్ ఉద్యమం చేసి, విజయం సాధించారు. ఆనాటి నుంచి గిరిజన ఓటర్లు ఆ పార్టీకి రాజకీయ అండ. హేమంత్, ఆయన కూటమి ఆ గిరిజన ఓటుబ్యాంకును నమ్ముకున్నారు. దానికి తోడు అక్రమ ఆస్తుల కేసులో హేమంత్ అరెస్ట్ వ్యవహారాన్ని చూపి, ఈ అసెంబ్లీ ఎన్నికల్లో గిరిజనుల ఆత్మగౌరవ అంశాన్ని లేవనెత్తాలని జేఎంఎం ప్రయత్నం. సంథాల్ పరగణా లాంటి మారుమూల ప్రాంతాల్లో ఆ పార్టీ సంస్థాగతంగా బలంగా ఉంటే, పట్టణ ప్రాంతాల్లో బీజేపీతో ఢీ అంటే ఢీ అనడానికి కాంగ్రెస్ సత్తా ఉపకరిస్తుందని ఆలోచన. ఇక, రాష్ట్రానికి తొలి సీఎం అయిన గిరిజనుడు బాబూలాల్ మరాండీ ప్రతిపక్ష నేతగా తమ వెంట ఉండడం బీజేపీకి కలిసొచ్చే అంశం. 2015 – 2020 మధ్య గిరిజనేతర నాయకత్వంతో ప్రయోగాలు చేసి దెబ్బతిన్న కాషాయపార్టీ పాఠాలు నేర్చుకుంది. ఈసారి స్థానిక వర్గాలతో వ్యూహాత్మక సర్దుబాట్లకు దిగింది. ఆల్ జార?ండ్ స్టూడెంట్స్ యూనియన్‌తో జట్టు కట్టి కుర్మీ ఓట్లపై కన్నేసింది. మాజీ సీఎం చంపాయ్ సోరెన్‌ను పార్టీలోకి తీసుకొని గిరిజన ప్రాంతాల్లోకి చొచ్చుకుపోవాలని చూస్తోంది. వెరసి, జార?ండ్ ఎన్నికలు సైతం ఆసక్తికరంగా మారాయి. పార్టీల వ్యూహాలు అటుంచితే, ఈవీఎంలపై వివాదం, ఈసీ వ్యవహార శైలిపై అనుమానాలకు మాత్రం ఇప్పటికీ స్పష్టమైన సమాధానాలు లేవు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రలో 4 విడతల పోలింగ్‌కు సవాలక్ష కారణాలు చెప్పిన ఈసీ ఎక్కువ స్థానాలుండే అసెంబ్లీకి మాత్రం ఒకే విడత పోలింగ్ జరపడం విచిత్రమే. అలాగే, జార?ండ్ ఎన్నికల షెడ్యూల్ మంగళవారం ప్రకటించనున్నారని అస్సామ్ సీఎం హేమంత్ బిశ్వశర్మ ముందే ఎలా చెప్పగలిగారన్నదీ ప్రశ్నార్థకమే. ఇలాంటి వాటి వల్లే ఎన్నికల సంఘం స్వతంత్రత, పని తీరుపై ప్రతిపక్షాలు ధ్వజమెత్తుతున్నాయి. పోలింగ్ శాతం నుంచి ఫలితాల ప్రకటనపైనా విమర్శలెదుర్కొంటున్న ఈసీ ఇకనైనా పారదర్శకత పెంచుకోవాలి. తన నిజాయతీని నిరూపించుకోవాలి. అప్పుడే ప్రజాస్వామ్యంపై నమ్మకం మిగులు తుంది. ఎందుకంటే, ఈ కీలక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు... వచ్చే ఏడాదికి దిక్సూచి కానున్నాయి. వెంటనే వచ్చే ఢిల్లీ, ఆ పైన జరిగే బీహార్ ఎన్నికలకు భూమికను కూడా సిద్ధం చేస్తాయి.

# అవసరమైన భూమిని అధికారులు సేకరించాలి

## బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



రాయల్ జర్నలిజం (బాపట్ల ) అక్టోబర్ 17 : చెత్త సంపద కేంద్రాల ఏర్పాటుపై సంబంధిత అధికారులతో గురువారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమావేశం నిర్వహించారు. చెత్త సంపద కేంద్రాలు ఏర్పాటుతో కాలుష్యాన్ని నియంత్రించగలమని కలెక్టర్ తెలిపారు. బాపట్ల జిల్లాలోని నాలుగు పట్టణాలలో 9 ప్లాంట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. బాపట్ల, చీరాల మున్సిపాలిటీలలో ఒక ఒక్కొక్క ప్లాంట్ ఏర్పాటుకు ప్రభుత్వ భూమి ఉందని చెప్పారు. మిగిలిన ఏడు కేంద్రాలకు 14.82 ఎకరాల భూమి అవసరమన్నారు. బాపట్ల పట్టణంలో రెండు ప్లాంట్లకు 3.50 ఎకరాల భూమిని సేకరించాలన్నారు. చీరాల పట్టణంలో ఒక ప్లాంట్ ఏర్పాటు కొరకు రెండు ఎకరాలు, రేపల్లెలో రెండు ప్లాంట్ల కొరకు 4.89 ఎకరాలు, అద్దంకిలో రెండు ప్లాంట్ల కొరకు 4.50 ఎకరాల భూమి సేకరించాలన్నారు. చెత్త సంపద కేంద్రాల ఏర్పాటుతో పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచవచ్చన్నారు. ఇందుకొరకు అవసరమైన భూమిని సేకరించాలని అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవిన్యూ అధికారి సి హెచ్ సత్తిబాబు, ఆర్డీవో పి గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథ్ రెడ్డి , భూసేకరణ విభాగం పర్యవే క్షకులు, పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ గెలుపు కోసం కృషి చేయాలి

వేమూరు ( కొల్లూరు) అక్టోబర్ 17:రాబోయే కృష్ణ గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం కోసం ప్రతి కార్యకర్త చిత్తశుద్ధితో పనిచేయాలని వేమూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం స్థానిక లక్ష్మీ గణపతి కళ్యాణ మండపంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గౌతమ్ రెడ్డి పరిచయ కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా అశోక్ బాబు మాట్లాడుతూ కార్మికుల పక్షాన పోరాటం చేసేటువంటి యోధుడు గౌతమ్ రెడ్డి అని ఆయనను గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వైసీపీ సానుభూతి పారులైన పట్టభద్రులను ఓటరుగా చేర్చాల్సిన అవసరం ఉందన్నారు, ఎమ్మెల్సీ అభ్యర్థి గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణ గుంటూరు జిల్లా లో గత ఎన్నికల్లో ఓటమి చెందామని అయినప్పటికీ ఎమ్మెల్సీ గెలవడం ద్వారా కృష్ణా గుంటూరు జిల్లాల్లో వైసిపి బలాన్ని నిరూపించిన వారు అవుతామన్నారు. ప్రతి కార్యకర్త చిత్తశుద్ధితో పనిచేయాలని విజ్ఞప్తి చేశారు,

# మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు




రాయల్ జర్నలిజం ( కాకుమాను) రామాయణ మహా గ్రంథం ద్వారా మానవ కుటుంబం సంబంధాలను సమాజానికి తెలియజేసి, ప్రపంచ ప్రసిద్ధిగాంచిన రామాయణ మహా వాక్యాన్ని సంకలనం చేసిన మహనీయులు వాల్మీకి జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ స్మరించుకోవలసిన అవసరం ఉందని మండల తహసీల్దార్ బి వెంకటస్వామి అన్నారు. స్థానిక మండల కేంద్రం కాకుమాను తహసిల్దార్ కార్యాలయంలో వాల్మీకి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ రామాయణ మహా గ్రంథం ద్వారా మానవ కుటుంబ సంబంధాలను సమాజానికి తెలియజేసి మహర్షి బిరుదుతో ఆయన స్మృతులను మానవ సమాజం ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు పాల్గొన్నారు.

# ప్రాచీన ఓదేటమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



రాయల్ జర్నలిజం (వీరబల్లి బ్యూరో) అక్టోబర్17: మండలంలోని ఓదివేడు పంచాయతీలోని గ్రామ కస్పాకు సమీపంలో గల ప్రాచీన ఓదేటమ్మ ఆలయంలో గురు వారం రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి చేరుకొని అమ్మవా రికి ప్రత్యేక అభిషేకాలు,పూజలు నిర్వహించారు. ఓదేటమ్మ ఆలయానికి వచ్చిన టిడిపి జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు కు గ్రామస్తులతో పాటు టిడిపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు బాణాసంచా పేలుస్తూ పెద్ద ఎత్తున స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన అమ్మవారికి పూజలు చేసి గ్రామ సమస్యలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో వీరవల్లి మండల టిడిపి అధ్యక్షుడు భాను గోపాల్ రాజు, ఓదివేడు మాజీ సర్పంచ్ లు రాచరాయుడు,వెంకటరామరాజు,గ్రామ టిడిపి నాయకులు చలపతి,సిద్ధిరాజు,రామచంద్రయ్య,రవీందర్ రాజు,నందకుమార్, రాజు,సుబ్బరామరాజు,ఒకటవ వార్డు సభ్యులు రవి ప్రకాష్ రాజు,సుధాకర్, శీను,కల్లూరు రామ్మోహన్ రెడ్డి, సుబ్బరామరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణా అరికట్టాలి: విఆర్డీఎస్



రాయల్ జర్నలిజం ( వీరబల్లి బ్యూరో) అక్టోబర్ 17: మానవ అక్రమ రవాణా ప్రపంచ వ్యాప్తంగా అతి పెద్ద సవాలుగా మారిందని ఏఎస్సై వెంకటేశ్వర్లు, విఆర్డిఎస్ సురేంద్రారెడ్డి పేర్కొన్నారు. గురువారం ది మూమెంట్ ఇండియా, గ్రామ జ్యోతి సొసైటీ, విఆర్డిఎస్ సంస్థ సంయుక్తంగా మానవ అక్రమ రవాణా నిర్మూలన పోస్టర్లను వారు స్థానిక పోలీస్ స్టేషన్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల అక్రమ రవాణాపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు, నిరక్షరాస్యత కూడ అక్రమ రవాణాకు కారణమని అభిప్రాయం వ్యక్తం చేసారు. అక్రమ రవాణా నిరోధించేందుకు విద్యార్థి దశలోనే అవగాహనా పెంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చలపతి,పోలీస్ సిబ్బంది చంద్ర, సుబ్రహ్మణ్యం, సహాదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# బి.సి వేదిక ఆధ్వర్యంలో ఘనంగా వాల్మీకి జయంతి



రాయల్ జర్నలిజం (అన్నమయ్య జిల్లా బ్యూరో) అక్టోబర్ 17: గురువారం ఆదికవి వాల్మీకి మహర్షి జయంతిని బీ.సి వేదిక ఆధ్వర్య ంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ విజయ భాస్కర్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకి మహర్షి ఒక వర్గానికి చెందిన వ్యక్తి కాదని కారణజన్ముడని అందరివాడని అన్నారు వాల్మీకి రచించిన రామాయణంలో కుటుంబ విలువలను భార్యా భర్తల అనురాగాలను అన్నద మ్ముల ఆప్యాయతలను, రామరాజ్య పాలనను సీతారామ లక్ష్మణుల కు సంబంధించిన జీవిత విశేషాలను చాలా చక్కగా వివరించి అందరికి ఆదర్శమూర్తి అయ్యారు అన్నారు,ఆధ్యాత్మిక వేత్త ఆదిశ్రీ నూకల రవీంద్ర మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి ప్రాంతంలోశ్రీ వాల్మీకిమహర్షి నిత్య అన్నదాన ధ్యాన, ఆశ్రమం ఏర్పాటు చేయడానికి అందరం కృషిచేయాలి అన్నారు ప్రతిఒక్కరు వాల్మీకి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోని యువత సన్మార్గంలో పయని చాలన్నారు. ఈ కార్యక్రమంలో పలు కులసంఘ నాయకులు,మద్దుల రామచంద్రయ్య, కృష్ణయ్య,విశ్రాంత ఉపాధ్యాయులు, సుబ్రహ్మణ్యం ఆదికేశవులు పి. వి. రమణయ్య, (గురుస్వామి )బసయ్య,రెడ్డెన్న పురుషోత్తం, జయచంద్రనాయుడు, శ్రీరాములు,మొదగువారు పాల్గొని వాల్మీకి జయంతిని ఘనంగా జరుపుకొన్నారు.

# సమస్త మానవాళికి ఆదర్శం "రామాయణ మహాకావ్యం"

## జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు



రాయల్ జర్నలిజం( అన్నమయ్య జిల్లా బ్యూరో) అక్టోబర్ 17:వాల్మీకి మహర్షి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరు జీవితంలో ముందుకు సాగాలని జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు తెలిపారు. ఎస్పీ గారు వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అయన చిత్ర పటానికి పుష్పమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రపంచ ప్రసిద్ధి పొందిన రామాయణ మహాకావ్యాన్ని సంకలనం చేసిన మహనీయులు వాల్మీకి మహర్షి, ఉన్నతమైన ఆదర్శ భావాలను బోధించే రామాయణ మధుర కావ్యాన్ని యుగాలు మారినా కూడా ఆదర్శంగా నిలిచే విధంగా సమాజానికి అందించారన్నారు. మొదటి సారిగా సంస్కృతంలో శ్లోకాలను రచించినందున వాల్మీకి మహర్షికి ఆది కవిగా, రామాయణానికి ఆది కావ్యంగా పేరు వచ్చిందన్నారు. రామాయణ మహాగ్రంథం ద్వారా మానవ కుటుంబ సంబంధాలను సమాజానికి తెలియజేశారని పేర్కొన్నారు. మనిషిలో మార్పు వస్తే మహర్షి కాగలరని నిరూపించి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన వాల్మీకి మహర్షి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని జీవితంలో ముందుకు సాగాలని, రామాయణం స్ఫూర్తితో కుటుంబ, మానవతా విలువలను పెంపొందించుకొని ధర్మబద్ధంగా జీవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ బి. చిన్నికృష్ణ , ఏఓ,బి.కృష్ణుడు ,ఆర్ఐ (అడ్మిన్) వి.జే.రామకృష్ణ , పోలీసు మోటారు వాహనాల అధికారి (ఆర్ఐ) యం.పెద్దయ్య . ఎస్ బి సీఐలు, టి.వి. సత్యనారాయణ , శ్రీ. శంకరయ్య , శ్రీ. చలపతి . మహిళా పోలీస్ స్టేషన్ సీఐ , ఆర్ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, డిపిఓ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు..

# ప్రతి వాహనదారుడు రవాణా శాఖ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి



రాయల్ జర్నలిజం( అన్నమయ్య జిల్లా బ్యూరో) అక్టోబర్ 17: బ్యూరో: ప్రతి వాహనదారుడు రవాణా శాఖ నిబంధనలతో పాటు ట్రాఫిక్ నియమాలను పాటిం చాలని కోరారు ట్రాఫిక్ సిఐ విశ్వనాథరెడ్డి. రాయచోటి ట్రాఫి క్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ రాయచోటి పట్టణ వాహన దారులకు ట్రాఫిక్ పోలీ సు వారి హెచ్చరిక రాయ చోటి పట్టణం లో వాహనం నెంబరు ప్లేట్ లు లేకుండా మరియు మోటార్ వాహనాల చట్టం కు లోబడి నెంబర్లు స్పష్టంగా కనిపించే విధంగా లేని వారు వెంటనే నెంబరు ప్లేట్ లు అమర్చు కోవాలి, వాహనానికి ముందు వెనుక నంబరు ప్లేట్ లు లేనిచో వాహనం సీజ్ చేయబడును. అనిట్రాఫిక్CIS.విశ్వనాథ రెడ్డి తెలియజేశారు...

# విద్యార్థినికి ఆర్థిక చేయూతనందించిన కేకేఆర్ చారిట్రబుల్ ఫౌండేషన్



రాయల్ జర్నలిజం (బాపట్ల ) అక్టోబర్ 17 : మానవ సేవే మాధవ సేవ అన్న నినాదంతో ఆపదలో ఉన్న వారికి తమ వంతు సహాయం అందించడమే ధ్యేయంగా మర్రిపూడి వారి ఆధ్వర్యంలో కేకేఆర్ చారిట్రబుల్ ఫౌండేషన్ ఏర్పాటు చేయట0 జరిగిందని కేకేఆర్ చారిట్రబుల్ ఫౌండేషన్ కార్యదర్శి ఓటికుండల లక్ష్మణరావు అన్నారు. స్థానిక బృందావన కాలనీలో నివాసముంటున్న ఎం. ఏడుకొండలు రాయల్ మెరైన్ లో ఎలక్ట్రిషన్ గా పనిచేస్తూ గత కొద్ది నెలల క్రితం చనిపోవడం జరిగింది. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఏడుకొండలు కుటుంభానికి కేకేఆర్ చారిట్రబుల్ ఫౌండేషన్ గురువారం ఆర్థిక సాయం అందించింది. ఈ సందర్భంగా కేకేఆర్ చారిట్రబుల్ ఫౌండేషన్ కార్యదర్శి ఓటికుండల లక్ష్మణరావు మాట్లాడుతూ.... రాయల్ మెరైన్ లో ఎలక్ట్రిషన్ గా పనిచేస్తూ స్థానిక బృందావన కాలనీ లో నివాసముంటున్న ఎం. ఏడుకొండలు గత కొద్ది నెలల క్రితం అనారోగ్యం తో మారణీ0చడ0 ఎంతో భాదాకరమని, అతని పై ఆదారపడి భార్య, ఇద్దరు పిల్లలు(ఒక అమ్మాయి, ఒక అబ్బాయి ) అన్నారని, ఏడుకొండలు కుమార్తె మోహన శ్రీ ప్రవల్లిక గుంటూరులోని "చేబ్రోలు హనుమయ్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసిటికల్ అండ్ సైన్స్ కళాశాల" లో ఫామ్ డి ద్వితీయ సంవత్సరం చదువుతున్నదని, అయితే తండ్రి చనిపోవడంతో ప్రవల్లిక కు ద్వితీయ సంవత్సరం హాస్టల్,బస్సు ఫీజులు కట్టలేని పరిస్థితి నెలకొని ఉందన్న విషయమై కేకేఆర్ చారిట్రబుల్ ఫౌండేషన్ మర్రిపూడి వారి దృష్టికి తీసుకువెళ్లగా అధ్యక్షుడు ఓటికుండల విజయ భాస్కర్ రెడ్డి (యు.ఎస్.ఎ )తన కేకేఆర్ చారిట్రబుల్ ఫౌండేషన్ సభ్యుల యొక్క సహాయ సహకారాలతో తమ వంతు సాయ0గా 61 వేల రూపా యలు చెక్కును నేడు ఎం. మోహన శ్రీ ప్రవల్లిక తల్లి రమణికి అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేకేఆర్ చారిట్రబుల్ ఫౌండేషన్ మర్రిపూడి గౌరవ అధ్యక్షులు ఓటికుండల శ్రీనివాసరెడ్డి, కోశాధికారి కుమ్మరి అంజిరెడ్డి సహాయ కార్యదర్శి వేజండ్ల శ్రీనివాసరావు, జోగి సువర్ణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మానవరూప మృత్యుదేవత.. లారెన్స్ బిష్ణోయ్!

న్యూఢిల్లీ : రెక్కీ చేసెయ్... ప్రాణం తీసెయ్.. ఇదే, రెండుపదుల వయసులోనే ఫస్ట్ మర్డర్ చేసి.... హత్యల శాస్త్రంలో అక్షరాభ్యాసం చేసిన లారెన్స్ బిష్ణోయ్ తన గ్యాంగ్‌సభ్యులకు చెప్పే నేరకమంత్రం.ముప్పై ఒక్క సంవత్సరం వయసు వచ్చేసరికి లారెన్స్ బిష్ణోయ్ మోడ్రన్ గ్యాంగ్‌స్టర్‌గా ఎదిగాడు. మర్డర్ చేయడం ఈజీనా, మంచినీళ్ళు తాగడం ఈజీనా అని అడిగితే... మర్డర్ చేయడమే ఈజీ అని మొహమాటం లేకుండా చెప్పే ఏడు వందలమంది కరడుగట్టిన సభ్యులతో దేశమంతటా గ్యాంగ్‌ని ఏర్పాటు చేసుకున్నాడు. లారెన్స్ బిష్ణోయ్ ఇప్పుడు తీహార్ జైల్లో వున్నాడు.అయినప్పటికీ తాను లేని లోటుని ఈ సమాజం ఫీల్ అవనివ్వడు. అందుకే తన గ్యాంగ్ సభ్యులతో బ్లాక్‌మెయిల్స్, మర్డర్స్ చేయిస్తూ మకుటంలేని మాఫియా మహారాజులా వెలుగుతున్నాడు. లారెన్స్ బిష్ణోయ్ జైలు నుంచి ఆదేశిస్తాడు.. బయట వున్న అతని గ్యాంగ్ మెంబర్స్ చెప్పింది చెప్పినట్టు ఆచరిస్తారు.అది మర్డరైనా.. మరేదైనా! అప్పుడెప్పుడో పాతతరం వాళ్ళకి దావూద్ ఇబ్రహీం.. హాజీమస్తాన్, ఛోటా రాజన్ లాంటి గ్యాంగ్‌స్టర్స్ గురించి తెలుసు.మూడు పదుల వయసులోనే మర్డర్లు, కిడ్నాపులు, బ్లాక్‌మెయిలింగ్స్ లాంటి ముప్పైకి పైగా కేసులని తన కీర్తికిరీటంలో ధరించిన మోడ్రన్ మొద్దుశ్రీను లారెన్స్ బిష్ణోయ్ గురించి తెలుసుకునే అవకాశం ఈనాటి కొత్తతరానికి కలుగుతోంది. ఆమధ్య జరిగిన పంజాబీ సింగర్ సిద్ధూ మూసేవాలా హత్య, నిన్నగాక మొన్న జరిగిన మహారాష్ట్ర మాజీ మంత్రి సిద్ధిక్ హత్యతో తన మరణశాసనాలను హిస్టరీని అప్‌డేట్ చేసుకున్న లారెన్స్ బిష్ణోయ్ జన్మవృత్తాంతాన్ని తెలుసుకుని తరిద్దాం. లారెన్స్ బిష్ణోయ్ 1993లో పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్‌లో పుట్టాడు. అతని తండ్రి హర్యానాలో పోలీస్ కానిస్టేబుల్.ఇంటర్మీడియట్ వరకు అబోహర్‌లో చదువుకున్న బిష్ణోయ్ ఆ తర్వాత చండీగఢ్ డీఏవీ కాలేజీలో గ్రాడ్యుయేషన్ చదివాడు. పంజాబ్ యూనివర్సిటీ నుంచి ఎల్.ఎల్.బి. పట్టా అందుకున్నాడు. కాలేజీలో, యూనివర్సిటీలో వున్నంతకాలంలో లారెన్స్ బిష్ణోయ్ చదివింది తక్కువ...విద్యార్థి రాజకీయాలు నడిపింది ఎక్కువ. కాలేజీలో చదివే రోజుల్లో కాలేజీ ఎలక్షన్లో గెలిచిన అభ్యర్థిని ముచ్చటగా మర్డర్ చేసుకున్నాడు. ఆ తర్వాత లుథియానా మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో తన మీద పోటీ చేస్తున్న అభ్యర్థి బుర్రకి బుల్లెట్ రుచి చూపించాడు. రెండు పదులు నిండీనిండకుండానే డజన్లకొద్దీ నేరాలు ఘోరాల చేసిన బిష్ణోయ్ మీద బోలెడన్ని కేసులు నమోదయ్యాయి.బంగారానికి తావి అబ్బినట్టు.. అయ్యగారిది అసలే క్రిమినల్ బ్రెయిన్.. దానికి తోడు 'లా' కూడా చదివి చట్టానికి చుట్టమయ్యాడు. చట్టంలోని లొసుగులను ఉపయోగించుకుని స్వేచ్ఛగా తిరిగాడు.బెదిరింపులే పెట్టుబడిగా ఒకవైపు నేర సామ్రాజ్యాన్ని, మరోవైపు వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించాడు. అడపాదడపా జైలుకు వెళ్ళినా, దాన్ని కూడా తన నేరసామ్రాజ్యాన్ని విస్తరించడానికే ఉపయోగించుకున్నాడు. జైల్లో వున్న కరడుగట్టిన నేరస్తులకు తన గ్యాంగ్‌లో మెంబర్‌షిప్ ఇచ్చేవాడు.. అలా ఏడువందలకు పైగా కర్కోటర్లతో బలమైన ముఠాని క్రియేట్ చేసుకున్నాడు.ఇంత ఘనమైన చరిత్ర వున్న బిష్ణోయ్, పంజాబీ సింగర్ సిద్ధూ మూసేవాలాని హత్య చేయడానికి తన ఫ్రెండ్ అయిన గ్యాంగ్‌స్టర్ గోల్డీబ్రార్‌కి తీహార్ జైల్లోంచే సహకరించాడు. ఈ నేరంలో బిష్ణోయ్ హస్తం వుందని తెలిసినా, చట్టం గుట్టుమట్లు, లోటుపాట్లు బాగా తెలిసిన బిష్ణోయ్ మీద పోలీసులు ఏ చర్యా తీసుకోలేకపోయారు. 2023లో ఖలిస్తాన్ వేర్పాటువాది సుఖ్‌దూల్ సింగ్ గిల్ హత్యని, కర్ణిసేన అధ్యక్షుడు సుఖ్‌దేవ్ సింగ్ గోగమేడి హత్యని మేమే చేశామని బిష్ణోయ్ గ్యాంగ్ సగర్వంగా ప్రకటించుకుంది. తాజాగా మహారాష్ట్ర మాజీ మంత్రి, హీరో సల్మాన్‌ఖాన్‌తోపాటు పలువురు సినీ ప్రముఖుల సన్నిహితుడు బాబా సిద్ధిక్‌ని హత్య చేయడం ద్వారా బిష్ణోయ్ గ్యాంగ్ కొత్త కలకలానికి తెర తీసింది.రెండు దశాబ్దాల నిశ్శబ్దం తర్వాత ముంబైలో మళ్లీ తుపాకీ మోత మోగింది. పంజాబ్, హర్యానా, ఢిల్లీలో నెత్తుటి ధారలు పారించిన లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్.. తన నేర సామ్రాజ్యాన్ని విస్తరించుకుంటూ బాబా సిద్ధిక్ హత్యతో ముంబైలో అడుగుపెట్టింది. బాలీవుడ్ సెలబ్రెటీలకు సన్నిహితుడైన ఎన్సీపీ నేత బాబా సిద్ధిఖీని తామే చంపామని గ్యాంగ్ స్టర్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటించింది.కొద్ది రోజులుగా రెక్కీ నిర్వహించి హత్య చేసినట్లు ఆ గ్యాంగ్ సభ్యులు చెబుతున్నారు. మరోవైపు సినీ నటుడు సల్మాన్ మీద కోపంతోనే బాబా సిద్ధిక్‌ని బిష్ణోయ్ చంపించాడనే అభిప్రాయాలు కూడా వినిపిస్తున్నాయి. ఇంతకీ బిష్ణోయ్‌కి సల్మాన్‌ఖాన్ మీద ఎందుకు కోపం? ఈ విషయాన్ని తెలుసుకోవాలంటే పాతికేళ్ళు వెనక్కి వెళ్ళాలి. 1999లో సల్మాన్ ఖాన్ నటించిన హమ్ సాథ్ సాథ్ హై సినిమా విడుదలైంది. ఈ సినిమా షూటింగ్ ఎక్కువ శాతం రాజస్థాన్‌లో జరిగింది. షూటింగ్ సమయంలో సల్మాన్ ఖాన్, తన సహనటులతో కలిసి అక్కడి అడవుల్లో విహరించే కృష్ణ జింకలను వేటాడాడు. కృష్ణ జింకల వేట కేసులో సల్మాన్ ఖాన్ ఆ తరువాత కేసు కూడా ఎదుర్కొన్నాడు.కానీ ఇంతవరకు సల్మాన్ ఖాన్‌కు జైలు శిక్ష పడలేదు. కృష్ణ జింకలను లారెన్స్ బిష్ణోయ్ సామాజిక వర్గం తమ కులదైవానికి ప్రతీకగా పూజిస్తుంది. కృష్ణ జింకలను పవిత్ర జంతువులుగా ఆరాధిస్తుంది. బిష్ణోయ్ సామాజివర్గానికి చెందినవారు చనిపోయాక కృష్ణ జింకలుగా పుడతారన్న బలమైన నమ్మకం వారిలో వుంది.కృష్ణ జింకల విషయంలో బిష్ణోయ్‌ల ప్రేమ ఏ స్థాయిలో వుంటుందంటే... ఎప్పుడైనా తల్లి కృష్ణజింక చనిపోయి దాని పిల్లలు అనాథలు అయితే, బిష్ణోయ్ సామాజికవర్గంలోని మహిళలు వాటిని తమ బిడ్డల్లాగా ప్రేమగా పెంచుతారు. బాలింతలుగా వున్న మహిళలు ఆ కృష్ణజింక పిల్లలకు చనుపాలు ఇచ్చి పెంచుతారు. అలాంటి పవిత్ర జింకలను సల్మాన్ ఖాన్ వేటాడి చంపాడని బిష్ణోయ్ సామాజిక వర్గంలో ఆగ్రహం వుంది.ఒక సందర్భంలో లారెన్స్ బిష్ణోయ్ కూడా సల్మాన్ ఖాన్ గురించి మాట్లాడాడు. నాకు సల్మాన్‌ఖాన్‌ని చంపాలన్న ఉద్దేశం లేదు. మా బిష్ణోయ్ కమ్యూనిటీకి చెందిన ముకం ముక్తి ధామ్ ఆలయానికి సల్మాన్ ఖాన్ వెళ్ళి క్షమాపణలు చెబితే మేం ఆయన్ని క్షమిస్తాం అన్నాడు. అయితే సల్మాన్ ఖాన్ సదరు ఆలయానికి వెళ్ళిందీ లేదు.క్షమాపణ చెప్పిందీ లేదు. అందువల్ల సల్మాన్ మీద వున్న కోపం లారెన్స్ బిష్ణోయ్‌కి పెరిగిపోయి వుంటుందని, సల్మాన్‌కి షాక్ ఇవ్వడం కోసమే ఆయన సన్నిహితుడైన మాజీ మంత్రి బాబా సిద్ధిక్‌ని హత్య చేయించి వుంటాడనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. బిష్ణోయ్ గ్యాంగ్ తమ ఉనికి చాటుకోవడం కోసం గతంలో ఒకసారి సల్మాన్ ఇంటి దగ్గర ఫైరింగ్ చేసింది. ఆ తర్వాత ఓ బిగ్ టార్గెట్‌ను షూట్ చేయకపోతే భయం ఉండదని అనుకుని.బాబా సిద్ధిఖీని టార్గెట్ చేసినట్లుగా తెలుస్తోంది. అప్పట్లో దావూద్ ఇబ్రహీం కూడా ఇలాగే బాలీవుడ్‌ను టార్గెట్ చేసేవాడు. పలువురి మీద దాడులు చేయించాడు. ఇలా బెదిరించే దావూద్ బాలీవుడ్ మొత్తాన్ని తన గుప్పిట్లో పెట్టుకున్నారని చెబుతారు.తర్వాత మెల్లగా మాఫియా కబంధ హస్తాల నుంచి బాలీవుడ్ బయటపడింది. ఇప్పుడు లారెన్స్ బిష్ణోయ్ రూపంలో మరోసారి ముంబైలో మాఫియా తలెత్తుతోందా అనే సందేహాలు కలుగుతున్నాయి. హర్యానా, పంజాబ్, ఢిల్లీలని దాటి ఇప్పుడు ముంబై మీద కూడా తన పంజా విసిరిన లారెన్స్ బిష్ణోయ్ అంతర్జాతీయ స్థాయిలో కూడా తన బ్రాండ్ ఐడెంటిటీ చూపిస్తున్నాడు.

# కవల సోదరులు కన్నుమూత.. జీడిమెట్లలో ఊహించని ప్రమాదం



హైదరాబాద్: జీడిమెట్ల పారిశ్రామికవాడలోని సబూరి ఫార్మాలో విషాదం చోటు చేసుకుంది. అక్కడ పనిచేస్తున్న ఇద్దరు సోదరులు ప్రాణాలు కోల్పోయారు. రసాయనాల ట్యాంక్‌లో పడి ఇద్దరు కార్మికులు దుర్మరణం చెందారు.ఏపీకి చెందిన రాము(32), లక్ష్మణ్(32)కవలలు. జీవనోపాధి కోసం వచ్చి అన్నారంలో ఉంటున్నారు. బుధవారం నాడు జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంరెడ్డినగర్‌లోని సెప్టిక్ ట్యాంక్‌లో ప్రమాదవశాత్తు పడి మరణించారు.జీడిమెట్ల ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. మృతులు రాము, లక్ష్మణ్‌లు సెప్టిక్ ట్యాంక్‌కు నట్లు, బోల్ట్‌లు తయారు చేస్తున్నారు. టీ బ్రేక్‌కు వెళ్తుండగా ప్రమాదవశాత్తు రాము ట్యాంక్‌లో పడిపోయాడు. అతడిని కాపాడే క్రమంలో లక్ష్మణ్ దూకడంతో ఇద్దరూ నీటిలో మునిగి చనిపోయారు. కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు. సబూరి ఫార్మా కెమికల్ కంపెనీ గత కొన్ని నెలలుగా మూసి ఉంది. అనుమతులు తీసుకుని పనులు చేయిస్తున్నారో లేదో తెలియాల్సి ఉంది.

# వైసీపీలో ఐదుగురు రెడ్లు – ఒక బొత్స !

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ని ఆరు ప్రాంతాలుగా విభజించి వాటికి వైసీపీ తరపున ఆరుగురు కోఆర్డినేటర్లను జగన్ ప్రకటించారు . అందులో తమ సామాజికవర్గానికి న్యాయం చేసుకున్నారు. ఐదుగురు రెడ్లను.. ఒక్క బొత్సకు చాన్స్ ఇచ్చారు. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాలకు ఎంపీ మిథున్ రెడ్డిని నియమించారు. ఈయన గతంలో గోదావరి జిల్లాలకు ఇంచార్జ్ గా ఉండి గత్తర గత్తర చేయడంతో ఒక్క సీటు కూడా రాలేదు. అందుకే ఆ జిల్లాల నుంచి తప్పించి గుంటూరు, ప్రకాశం జిల్లాలను ఇచ్చారు.ఇక ఆయన తండ్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ఉమ్మడి చిత్తూరు, నెల్లూరు జిల్లాలను ఇచ్చారు. గత ఎన్నికల్లో అనంతపురం జిల్లాను డబ్బుతో కొట్టేద్దామనుకుని బొక్క బోర్లా పడ్డారు. మళ్లీ ఆయనకు అనంతపురం చాన్సివ్వలేదు. ఇక గుంటూరులో దున్నేసిన రాంకీ ఓనర్ అయోధ్యరామిరెడ్డికి ఈ సారి ఉమ్మడి కృష్ణా జిల్లా ఒక్కటే ఇచ్చారు. జగన్ రెడ్డి బాబాయ్ వైవీ సుబ్బారెడ్డికి కడప, అనంతపురం, కర్నూల్ జిల్లాలను రాసిచ్చారు. గతంలో ఈయనకు ఉత్తరాంధ్రలో పవర్ చ్చారు.విచిత్రం ఏమిటంటే విజయసాయిరెడ్డికి కూడా మళ్లీ చాన్స్



ఇచ్చారు. విజయసాయిరెడ్డి దందాలు చేసి ఉత్తరాంధ్రలో ముంచేశాడని పేరుంది. అయినా మళ్లీ ఆయనకు ఉమ్మడి విశాఖ, శ్రీకాకుళం జిల్లాలు రాసిచ్చారు. అంటే విజయసాయిరెడ్డి సైలెంట్ బ్లాక్ మెయిల్ ద్వారా తాను అనుకున్నది సాధించారన్నమాట. ఈ ఐదుగురు రెడ్ల మధ్య బొత్స ఒక్కడికి మాత్రం ఉభయగోదావరి జిల్లాలు కేటాయించారు. అక్కడ ఆయనేం చేస్తారో కూడా ఇప్పుడు విశాఖలోనూ ఆయన వేలు పెట్టలేని పరిస్థితి ఏర్పడుతుంది.

# మహారాష్ట్ర పోరు.. 'జరాంగే' కోసం 'క్యూ' కట్టిన నేతలు



న్యూఢిల్లీ : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు షెడ్యూల్ విడుదలైన వేళ అక్కడి రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ప్రచారంలో భాగంగా వర్గాల మద్దతు కూడగట్టేందుకు పార్టీలు ప్రయత్నాలు ముమ్మరం చేశాయి.ఈ క్రమంలో గతేడాది వరకు సరిగ్గా పరిచయం లేని ఓ పేరు ఇప్పుడు మారుమోగిపోతుంది. మరాఠా వర్గానికి రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఉద్యమం చేపట్టిన మనోజ్ జరాంగే పాటిల్ మద్దతు కోసం వివిధ పార్టీలు క్యూ కడుతుండటం గమనార్హం.విద్యాసంస్థలు, ఉద్యోగాల్లో మరాఠా వర్గానికి రిజర్వేషన్లు కల్పించాలని డిమాండు చేస్తూ మహారాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతంగా సాగాయి. వీటికి సామాజిక కార్యకర్త మనోజ్ జరాంగే పాటిల్ నేతృత్వం వహించారు. ఆయన స్వగ్రామం మరాత్వాడా ప్రాంతంలోని జాల్నా జిల్లా అంతర్వాలి సరాటీ. అక్కడి నుంచి మొదలైన ఈ ఉద్యమం కొన్ని రోజుల్లోనే రాష్ట్రవ్యాప్తంగా విస్తరించింది. ఈ క్రమంలో పలుచోట్ల హింసాత్మక ఘటనలకు దారితీసినప్పటికీ.. ఆ వర్గం తరపున కీలక నేతగా జరాంగే గుర్తింపు తెచ్చుకున్నారు. చివరకు రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి ఆయనతో చర్చలు జరిపింది. గతేడాది సెప్టెంబర్ నుంచి ఇప్పటికి ఆయన ఆరుసార్లు నిరాహార దీక్షకు దిగడం గమనార్హం.మనోజ్ జరాంగే ఉద్యమం కారణంగా ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో అధికారంలో ఉన్న 'మహా యుతి' కూటమికి ఎదురుదెబ్బ తగిలింది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో మరాత్వాడా ప్రాంతంలో స్థానాలన్నింటినీ భాజపా కైవసం చేసుకోగా.. ఇటీవల ఎన్నికల్లో మాత్రం ఆశించిన ఫలితాలు పొందలేదు. దీంతో ఎన్డీఏతోపాటు మహా వికాస్ అఘాఢీ (ఎంవీఏ) కూడా ఈ ప్రాంతాలపై దృష్టి సారించింది. మరాఠాలకు గణనీయమైన ఓటు బ్యాంకు ఉన్న నేపథ్యంలో తాజా ఎన్నికల్లో ఈ అంశం కీలకంగా మారనుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

**క్యూ కట్టిన నేతలు..**

భాజపా కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేష్ పోకలే.. జరాంగేతో ఇటీవల భేటీ అయ్యారు. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందేకు అత్యంత సన్నిహితుడిగా పేరున్న మంత్రి ఉదయ్ సామంత్ (పరిశ్రమల శాఖ) అంతర్వాలి సరాటీకి వచ్చి జరాంగేతో సమావేశమయ్యారు. అంతకుముందు మరో మంత్రి అబ్దుల్ సత్తార్ కూడా ఆయనతో భేటీ అయ్యారు.మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత పృథ్వీరాజ్ చౌవాన్, ఆ పార్టీ ఎమ్మెల్యే ధీరజ్ దేశ్‌ముఖ్‌లు జరాంగేతో వేర్వేరుగా చర్చలు జరిపారు. మరోవైపు, ఏఐఎంఐఎం నేత ఇంతియాజ్ జలీల్ కూడా ఆయనను కలిసి చర్చించారు. మరాఠాలతోపాటు ముస్లింల ప్రయోజనాల కోసం తమతో పొత్తు పెట్టుకోవాలని సూచించారు. అనంతరం మాట్లాడిన జరాంగే.. ప్రజల సంక్షేమం కోసం ఏమైనా జరగొచ్చు అంటూ వ్యాఖ్యానించడం గమనార్హం.ఇదిలాఉంటే, అటు ఎన్డీఏ, ఇటు కాంగ్రెస్ నేతృత్వంలోని ఎంవీఏల్లో అనేక పార్టీలు భాగస్వామ్యంగా ఉన్నాయి. అయితే, శివసేన, ఎన్‌సీపీ పార్టీల్లో చీలికల నేపథ్యంలో ఈ అసెంబ్లీ ఎన్నికలు అన్ని పార్టీలకు కీలకంగా మారాయని విశ్లేషకుల అంచనా. కొత్త పార్టీలతో పొత్తు పెట్టుకున్నా.. సీట్ల సర్దుబాటు ఓ సవాల్‌గా మారనుంది. దీంతో జరాంగే వంటి వారి మద్దతు కోసం పార్టీలు ప్రయత్నిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# వెలుగులోకి రతన్ టాటా వీలునామా.. వారసులు ఎవరు.. ఆస్తి ఎవరి సొంతమవుతుందంటే?

న్యూఢిల్లీ : సంపన్న కుటుంబంలో పుట్టిన రతన్ టాటా సామాన్యుడిలా జీవించారు. టాటా ఫ్యామిలీ అంతా ఇలాగే ఉంటుంది. హంగులు, ఆర్భాటాలకు పోరు. నిరాడంబర జీవితం గడుపుతారు.రతన్ టాటా కూడా ఇలాగే గడిపారు. సామాజిక సేవా కార్యక్రమాలతో దాతృత్వానికి ప్రతీకగా నిలిచారు. వేల కోట్ల రూపాయలు సేవ కోసం ఖర్చు చేశారు. టాటా గ్రూపు గౌరవ చైర్మన్ రతన్ టాటా మరణంతో ఆయన ఆస్తులకు, వ్యాపార సామ్రాజ్యానికి వారసులు ఎవరు? ఆయన ఆస్తులు ఎవరి సొంతం అవుతాయి అనే చర్చ జరుగుతోంది. అయితే సంపన్నులు తమ మరణానంతరం వారసత్వ సమస్య రాకుండా వీలునామా రాస్తారు. ఇలాగే రతన్‌టాటా కూడా తన వారుసులు, ఆస్తుల గురించి వీలునామా రాశారు. రతన్ టాటా ఆజన్మ బ్రహ్మచారి. ఆయన ఓ యువతిని ప్రేమించారు. కానీ పెళ్లి వరకు ఆ ప్రేమ చేరలేదు. తర్వాత మరో మూడు నాలుగు పెళ్లి ప్రపోజల్స్ వచ్చినా.. రతన్ టాటా పెళ్లి చేసుకోలేదు. దీంతో ఆయనకు భార్య, పిల్లలు లేరు. ఈ నేపథ్యంలో ఆయన ఆస్తికి టాటా సవతి సోదరుడి పిల్లలు వారసులవుతారన్న ప్రచారం జరుగుతోంది. వీరు ఇప్పటికే టాటా గ్రూప్, టాటా సన్స్ గ్రూప్‌లో వివిధ విభాగాల్లో పనిచేస్తున్నారు. రతన్ టాటా సుమారు రూ.3,500 కోట్ల ఆస్తి ఉంది. ఈ ఆస్తితోపాటు, తన వ్యాపార వారసత్వాన్ని రతన్ టాటా సవతి సోదరుడి పిల్లలు చూసుకునేలా వీలునామా రాశారని తెలుస్తోంది.

**చిన్న తనంలో విడిపోయిన తల్లిదండ్రులు..**

రతన్ టాటా తల్లిదండ్రులు నావల్ టాటా, సూని టాటా. 1940లో అంటే రతన్ టాటా వయసు 10 ఏళ్లు ఉన్నప్పుడు తల్లిదండ్రులు విడీకులు తీసుకున్నారు. ఆ తర్వాత నావల్ టాటా సిమోన్‌ను వివాహనం చేసుకున్నాడు. వీరికి నోయెల్ టాటా జన్మించాడు. ఈయనే రతన్ టాటాకు సవతి సోదరుడు. ఈ నోయెల్ టాటా–ఆలూ మిస్త్రీ దంపతులకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. లీయో టాటా పెద్ద కూతరు, తర్వాత కుమారుడు నెవిల్లే టాటా, మూడో కూతురు మాయా టాటా. ఈ ముగ్గురు పిల్లలంటే రతన్ టాటాకు బాగా ఇష్టం. వీరు రతన్ టాటాను కూడా బాగా చూసుకునేవారు. ఈ నేపథ్యంలోనే రనత్ టాటా తన వేల కోట్ల ఆస్తులను వీరిపేరిట



రాసినట్లు తెలుస్తోంది.

**కుటుంబానికి 30 శాతం..**

ఇదిలా ఉంటే.. రతన్ టాటా తన ఆస్తుల్లో 30 శాతం మాత్రమే రాసినట్లు తెలుస్తోంది. మిగతా సొమ్ము సేవ చేసే ట్రస్టులకు చెందేలా వీలునామా రాసినట్లు సమాచారం. ఇప్పటికే వేల కోట్ల రూపాయలు సేవకు ఖర్చు చేసిన రతన్ టాటా తన మరణం తర్వాత ఆస్తిలోను మెజారిటీ వాటాను ట్రస్టులకే చెందేలా వీలునామా రాశారు.

**వారసురాలిగా మాయా టాటా..**

ఇదిలా ఉంటే.. రతన్ టాటా వ్యాపార వారసురాలిగా మాయా టాటా అవుతారని ప్రచారం జరుగుతోంది. మాయా టాటా వయసు 34 ఏళ్లు. యూకేలోని బేయన్ ఇంటర్నేషనల్ బిజినెస్ స్కూల్ నుంచి గ్రాడ్యుయేట్ పొందింది. ఇండియాకు వచ్చిన తర్వాత టాటా క్యాపిటల్ ఫండ్స్, షేర్ మార్కెట్, స్టాక్ మార్కెట్ వ్యవహారాలు చూసుకుంటుంది. కోల్‌కతాలో రతన్ టాటా నిర్మించిన క్యాన్సర్ ఆస్పత్రి నిర్మాణంలోని మాయా టాటా కీకలంగా వ్యవహరించారు. డిజిటల్ రంగంలో టాటాను విస్తరించడానికి టాటా నియో యాప్‌ను కూడా తీసుకొచ్చారు. టాటాకు చెందిన నాలుగు ట్రస్టులను కూడా మాయా టాటా చూసుకుంటున్నారు. రతన్‌టాటాకు దగ్గరగా ఉండడం కారణంగానే టాటా సన్స్‌కు సంబంధించిన ఆస్తులతోపాటు, వ్యాపార వారసురాలిగా మాయా టాటాను ఎంపిక చేశారని తెలుస్తోంది.

# జర్నలిస్టు కుటుంబాల్లోని విద్యార్థులకు ఫీజు కల్పించాలి

రాయల్ జర్నలిజం (బాపట్ల ) అక్టోబర్ 17 :బాపట్ల జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో ఫీజు రాయితీ ఇప్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ వెంకట మురళి ని గురువారం కలసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చెన్నుపాటి రాంబాబు మాట్లాడుతూ జర్నలిస్టులు అహర్నిశలు ఎంతోమంది ఆలోచనలను సమాజానికి ఉపయోగపడే విధంగా కృషి చేస్తారని అన్నారు. అదేవిధంగా జర్నలిస్టుల కుటుంబాలు పేద కుటుంబాలని వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. జర్నలిస్టు కుటుంబాల్లో చదువుకునే పిల్లలకు ఫీజులపై రాయితీపై కల్పించి ఆదుకోవాలని పిలుపునిచ్చారు. గతంలో అనేక ప్రభుత్వాలు కూడా జర్నలిస్టు కుటుంబాల్లోని విద్యార్థులకు రాయితీని అమలు చేశారన్నారు. ఈ కూటమి ప్రభుత్వం కూడా ఆ దిశగా ఆలోచించేయాలని కలెక్టర్ కు వినతి పత్రం అందజేయడంతో సానుకూలంగా స్పందించారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గొర్ల శ్రీనివాసరావు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# భారత దేశంలో నే సంస్కృతంలో పద్యాలు రాసిన తొలి కవి వాల్మీకి మహర్షి




రాయల్ జర్నలిజం (బాపట్ల ) అక్టోబర్ 17 : సంస్కృతంలో 24,000 పద్యాలు రామాయణాన్ని ఆదికావ్యంగా రాసిన వాల్మీకి మహర్షి ఆదికవిగా నిలిచారని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ హాతెలిపారు. వాల్మీకి మహర్షి జయంతి కార్యక్రమం గురువారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. వాల్మీకి మహర్షి చిత్రపటానికి జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఆర్డీవో పి గ్లోరియా ఉన్నారు.భారత దేశంలోనే సంస్కృతంలో పద్యాలు రాసిన తొలి కవిగా వాల్మీకి చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని జిల్లా సంయుక్త కలెక్టర్ తెలిపారు. రామాయణంతో దేశానికి గొప్ప కావ్యాన్ని రచించిన ఆ ఘనత మహా ఋషి వాల్మీకికే దక్కుతుందన్నారు. వేటగాడైన వాల్మీకి మహా ఋషి గా మారిన తదుపరి భక్తీభావంలో మునిగి పోయారని ఆయన హావివరించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారిని శివలీల, సిపిఓ శ్రీనివాసులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# వాల్మీకి మహర్షి జీవితాన్ని స్పూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలి



రాయల్ జర్నలిజం (బాపట్ల ) అక్టోబర్ 17 :వాల్మీకి మహర్షి జీవితాన్ని స్పూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరు జీవితంలో ముందుకు సాగాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. ఎస్పీ వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అయన చిత్ర పటానికి పుష్పమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రపంచ ప్రసిద్ధి పొందిన రామాయణ మహాకావ్యాన్ని సంకలనం చేసిన మహనీయులు వాల్మీకి మహర్షి, ఉన్నతమైన ఆదర్శ భావాలను బోధించే రామాయణ మధుర కావ్యాన్ని యుగాలు మారినా కూడా ఆదర్శంగా నిలిచే విధంగా సమాజా నికి అందించారన్నారు. మొదటి సారిగా సంస్కృ తంలో శ్లోకాలను రచించినం దున వాల్మీకి మహర్షికి ఆది కవిగా, రామాయ ణానికి ఆది కావ్యంగా పేరు వచ్చిం దన్నారు. రామాయణ మహాగ్రంథం ద్వారా మానవ కుటు ంబ సంబంధాలను సమాజానికి తెలియజేశా రని పేర్కొన్నారు. మనిషిలో మార్పు వస్తే మహర్షి కాగలరని నిరూపించి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన వాల్మీకి మహర్షి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని జీవితంలో ముందుకు సాగాలని, రామా యణం స్ఫూ ర్తితో కుటుంబ, మానవతా విలువలను పెంపొంది ంచుకొని ధర్మబద్ధంగా జీవిం చాలని సూచిం చారు.ఈ కార్యక్రమంలో ఏ.ఓ శ్రీనివాసరా వు, ఎస్.బి సీఐ నారాయణ, అడ్మిన్ ఆర్.ఐ మౌలుద్దీన్, వెల్ఫేర్ ఆర్.ఐ శ్రీనివాసరెడ్డి, ఇత రపోలీస్ అదికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ కళాశాలలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



రాయల్ జర్నలిజం (బాపట్ల ) అక్టోబర్ 17 : శ్రీరాముని పితృ వాక్య పరిపాలన, గుణగణాలను విశ్లేషిస్తూ రామాయణమును రచించిన వాల్మీకి మహర్షి జయంతిని రాష్ట్ర వేడుకగా నిర్వహించడం ముదావహమని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి. ప్రసూన రాణి అన్నారు. గురువారం వ్యవసాయ కళాశాలలో నిర్వహించిన వాల్మీకి జయంతి వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ శ్రీరాముడి చరిత్ర ప్రతి విద్యార్థికి ఆదర్శనీయం కావాలన్నారు. సంస్కృత భాషలో ఆదికావ్యమైన రామాయణమును రచించడం ద్వారా వాల్మీకి చిరస్మరణీయుడయి నాడన్నారు.శాస్త్రీయ దృక్పథంతో ఈ కావ్యం రచించబడినదని, మానవ సంబంధాల విలువలే ముఖ్య ఉద్దేశంగా రచించబడిన ఈ కావ్య రచన వాల్మీకి దార్శనికతకు అద్దం పడుతుందన్నారు. తొలుత వాల్మీకి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డా. కే. శ్రీనివాసులు, డా. టి. మధుమతి, డా. సి. సంధ్యారాణి, డా.ఎం.శ్రీనివాసరావు, డా. వి. జ్యోతి, డా. కె విజయ ప్రకాష్, బోధన, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# ఏపీలో దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్లు



అమరావతి : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వరుసగా నెరవేర్చేందుకు ఎన్డీయే ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇప్పటికే పెరిగిన పింఛన్లను అందిస్తుండగా దీపావళి నుంచి మహిళలకు ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్ల పంపిణీని ప్రారంభించ బోతున్నారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలో ప్రారంభించబోతున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన మార్గదర్శకాలు అతి త్వరలోనే విడుదల కాబోతున్నాయి. ప్రస్తుతం ఒక్కో సిలిండర్ ధర రూ.850గా ఉంది. మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వడంవల్ల ఏడాదికి రూ.2550 లబ్ధి వినియోగదారులకు చేకూరనుంది. ఈ పథకానికి అర్హులెవరనేది ప్రభుత్వం ప్రకటించబోతోంది. నిన్న జరిగిన కేబినెట్ భేటీలో ఈ విషయంపై చర్చ జరిగింది. తెల్ల రేషన్ కార్డును ప్రాతిపదికగా తీసుకుంటే ఏపీలో 1.47 కోట్లమంది కార్డుదారులు ఉన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఈ పథకాన్ని ఎలా అమలు చేస్తున్నారనే విషయంపై అధికారులు నివేదిక రూపొందించారు. మంత్రుల కమిటీ కూడా దీనిపై కొన్ని సిఫార్సులు చేసింది. మార్గదర్శకాలు విడుదల చేయాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సిఫార్సులను ఆమోదించాల్సి ఉంది. ఆయన ఆమోదించిన తర్వాత వీటిని ప్రకటించబోతున్నారు. ఈ పథకాన్ని పొందేందుకు గ్యాస్ సిలిండర్ కనెక్షన్ తన పేరుమీద ఉన్న ప్రతి మహిళ సంబంధిత డీలరు దగ్గరకు వెళ్లి ఈకేవైసీ చేయించుకోవాలి. ఈ కేవైసీ చేయించుకోవడంలో తాత్సారం చేయవద్దని అధికారులు సూచిస్తున్నారు. ఆధారు కార్డు నెంబరు ఇచ్చి వేలిముద్రలు వేస్తే రెండు నిముషాల్లో ఈకేవైసీ అయిపోతుంది. కేబినెట్ భేటీలో మంత్రివర్గం పలు విషయాలను చర్చించింది. రహదారులు భవనాలశాఖ ఆధ్వర్యంలోని రహదారులపై గుంతలను పూడ్చడానికి రూ.600 కోట్లు విడుదల చేసినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. అవసరమైతే మరో రూ.300 కోట్లు విడుదల చేస్తానన్నారు. ప్రజలు తమ సొంత అవసరాలకు ఇసుక తెచ్చుకోవచ్చని, దీనికి ఎవరైనా ప్రజాప్రతినిధులు అడ్డుపడినా, మద్యం విషయంలో అడ్డుపడినా కఠినచర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# ప్రధానితో చంద్రబాబు, పవన్ భేటీ - గేమ్ ఛేంజర్..!



అమరావతి : సీఎం చంద్రబాబు..డిప్యూటీ సీఎం పవన్ హర్యానా వెళ్తున్నారు. హర్యానా నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి హాజరు కానున్నారు. ఆ తరువాత ఎన్డీఏ సమావేశంలో ఈ ఇద్దరు పాల్గొంటారు. జమిలి ఎన్నికల వేళ కేంద్రం వేగంగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల నేతలతో ఈ భేటీ కీలకం కానుంది. ప్రధాని మోదీతో చంద్రబాబు, పవన్ ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ఈ భేటీ పైన రాజకీయంగా ఉత్కంఠ కొనసాగుతోంది. హర్యానాలో హ్యాట్రిక్ విజయం సాధించిన బీజేపీ కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. నూతన ముఖ్యమంత్రిగా నాయబ్ సింగ్ సైనీ ప్రభుత్వం నేడు కొలువు తీరనుంది. ఈ ప్రమాణ స్వీకారానికి ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు హాజరు కానున్నాయి. సీఎం చంద్రబాబు...డిప్యూటీ సీఎం పవన్ ప్రత్యేక విమానంలో హర్యానాకు వెళ్తనున్నారు. ప్రమాణ స్వీకారం తరువాత ఎన్డీయే పక్ష నేతల సమావేశంలో వారు పాల్గొంటారు. ఈ భేటీలో రానున్న రాష్ట్రాల్లో ఎన్నికలతో పాటుగా నాలుగు నెలల ఎన్డీఏ మూడో విడత పాలన గురించి చర్చించనున్నారు. జమిలి ఎన్నికల విషయంలో వ్యూహాల పైన ప్రధాని తమ భాగస్వామ్య పక్ష నేతలకు వివరించే అవకాశం ఉంది. పవన్ కల్యాణ్ ఎన్డీఏ సమావేశానికి హాజరు కావటం ప్రత్యేకత సంతరించుకుంది. ప్రధానిగా మోదీ ఎన్నిక జరిగిన సమావేశంలో పవన్ ను ఉద్దేశించి ప్రధాని ప్రశంసించారు. ఇప్పుడు ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వం కొనసాగుతోంది. చాలా కాలం తరువాత ప్రధానితో పవన్ భేటీ కానున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను వివరించనున్నారు. అదే విధంగా మహారాష్ట్రలో తెలుగు ప్రజలు ఉన్న ప్రాంతాల్లో పవన్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని సమాచారం. కేంద్ర మంత్రుల తో పాటుగా ఎన్డీఏ పక్షాల సీఎంలు..డిప్యూటీ సీఎంలు హర్యానా చేరుకుంటున్నారు. హర్యానాలో బీజేపీ వరుసగా మూడో సారి అధికారం చేపడుతోంది.

# అప్రమత్తంగా ఉండండి - చంద్రబాబు ఆదేశం..!



అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు. నెల్లూరు – తడ సమీపంలో వాయుగుండం తీరం దాటింది. దీంతో, కోస్తా.. సీమ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. మరో 24 గంటలు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. దీంతో, అధికార యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా వ్యవహరించాలని సీఎం సూచించారు. ఇప్పటికే వర్షాలు భారీగా కురుస్తున్న జిల్లాల్లో సహాయక చర్యల గురించి చంద్రబాబు ఆరా తీసారు.

**ముఖ్యమంత్రి సమీక్ష**

రాష్ట్రంలో భారీ వర్షాల పై ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో సమీక్ష నిర్వహించారు. తాజ పరిస్థితిని ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల కలెక్టర్లు ముఖ్యమంత్రికి వివరించారు. ఉమ్మడి నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడినట్లు అధికారులు తెలిపారు. సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి ప్రవాహాలు, చెరువులు, వాగుల పరిస్థితి పై అప్రమత్తంగా ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. సాగునీటి ప్రాజెక్టుల్లో ప్రవాహాలు, నీటి నిర్వహణ చర్యలను ఇరిగేషన్ అధికారులు వివరించారు.

**భారీ వర్షాలతో**

ఈ రోజు కూడా భారీ వర్షాలు ఉంటాయనే హెచ్చరిక నేపథ్యంలో పూర్తి అప్రమత్తంగా ఉండాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. నెల్లూరు జిల్లాలోని పలు మండలాల్లో రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదైంది. జిల్లాలోని వరికుంటపాడు మండలం, కనియంపాడులో పిల్లాపేరు వాగు పొంగి ప్రవహిస్తోంది. పలు ప్రాంతాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. నెల్లూరు జిల్లాలో వర్షాల తీవ్రత ఎక్కువగా ఉంది. దీంతో, జిల్లా అధికారులతో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రెవెన్యూ, పోలీసు అధికారులను ఆయన ఆదేశించారు. జిల్లాలో కలెక్టరేట్ లో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసారు.

**ప్రభుత్వం అప్రమత్తం**

అటు ప్రకాశం జిల్లాలోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. రెండు రోజులుగా వర్షం కొనసాగుతోంది. తిరుమలతో సహా చిత్తూరు జిల్లాలో భారీ వర్షం కురుస్తోంది. దీంతో, టీటీడీ అధికారులు అప్రమత్తం అయ్యారు. భక్తులకు సమస్యలు లేకుండా పలు నిర్ణయాలు తీసుకున్నారు. అలిపిరి మెట్ల మార్గం ఈ రోజు వరకు మూసి వేసారు. చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో విద్యా సంస్థలకు సెలవు ప్రకటించారు. ఇరిగేషన్ అధికారులు భారీ వర్షాల కారణంగా పెరుగుతున్న నీటి ప్రవాహాల గురించి ఆరా తీస్తున్నారు. వాతావరణ శాఖ హెచ్చరికలకు అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

# హర్యానా కేబినెట్ లో సైనీతో పాటు 10 మంది మంత్రులు ? లిస్ట్‌లో వీరే..



న్యూఢిల్లీ : హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన బీజేపీ ఇవాళ ప్రభుత్వం ఏర్పాటు చేయబోతోంది. ముఖ్యమంత్రిగా గత సీఎం నాయబ్ సింగ్ సైనీనే ఎంచుకుంది. దీంతో ఆయన ఇవాళ రెండోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయబోతున్నారు ఆయనతో పాటు 10 మంది మంత్రులు కూడా ప్రమాణస్వీకారం చేయబోతున్నారు. వీరిలో బీజేపీతో పాటు మిత్రపక్షాల ఎమ్మెల్యేలు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. పంచకులలో జరిగిన బీజేపీ శాసనసభాపక్ష సమావేశంలో నాయబ్ సింగ్ సైనీని నేతగా ఎమ్మెల్యేలు ఎన్నుకున్నారు. దీంతో ఆయన ఇవాళ సీఎంగా మరోసారి ప్రమాణం చేస్తారు. గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆయనతో ప్రమాణం చేయించబోతున్నారు. 90 మంది సభ్యుల హర్యానా అసెంబ్లీలో 13 మంది మంత్రులు ఉండేందుకు అవకాశం ఉంది. ఇందులో సీఎంతో పాటు 10 మంది మంత్రులు ఇవాళ ప్రమాణం చేయబోతున్నారు. మరో 3 సీట్లను ఖాళీగా ఉంచాలని బీజేపీ నిర్ణయించింది. ఇవాళ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేయబోతున్న ఎమ్మెల్యేల్లో సీఎం నాయబ్ సైనీతో పాటు కిషన్ లాల్ పన్వర్, రణ్ బీర్ గంగ్వా, రావు నర్బీర్ సింగ్, మహిపాల్ ఢండా, క్రిషన్ బేడీ, క్రిషన్ లాల్ మిఢా, అనిల్ విజ్, అరవింద్ శర్మ, విపుల్ గోయల్, ఆర్తీ రావు, శృతీ చౌదరి, శక్తి రాణీ శర్మ ఉన్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షాతో పాటు భారీ ఎత్తున అతిథుల్ని ఆహ్వానించారు. అలాగే ఎన్డీయే రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరు కాబోతున్నారు. ఇందులో ఏపీ సీఎం చంద్రబాబు కూడా ఉన్నారు.

# రైల్వే ప్రయాణికులకు శుభవార్త.. రోగులకు రైలు టికెట్లపై ప్రత్యేక రాయితీలు!



అమరావతి : భారతీయ రైల్వేల ద్వారా ప్రతిరోజు లక్షలాది మంది ప్రయాణికులు తాము వెళ్లాలనుకున్న గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. రైల్వే మన దేశ ఆర్థిక ప్రగతికి, సామాజిక పురోగతికి ఎంతగానో దోహదం చేస్తుంది. రైళ్లలో సుఖవంతమైన సురక్షితమైన ప్రయాణ సౌకర్యం కలుగుతుంది. దీని కారణంగానే చాలామంది రోడ్డు రవాణా కంటే రైళ్లలో ప్రయాణం చేయడానికి ఆసక్తి చూపిస్తారు. రైళ్ళు రోడ్డు రవాణా కంటే త్వరితంగా గమ్య స్థానాలకు చేరుస్తాయి.

**రోగులకు రైల్వే రాయితీలు**

ఈ క్రమంలో రైల్వే ప్రయాణికులు నిత్యం లక్షల సంఖ్యలో రైళ్ళ ద్వారా ప్రయాణాలు సాగిస్తున్నారు. భారతీయ రైల్వే ప్రయాణించే అనేక వర్గాల ప్రయాణికులకు ప్రత్యేక రాయితీలను అందిస్తుంది. ఇప్పటికే సీనియర్ సిటిజన్స్ కు మహిళలకు 50%, పురుషులకు 40 శాతం రాయితీ కల్పించి సగం టికెట్ ధరనే తీసుకుంటుండగా అనారోగ్యంతో బాధపడే ప్రయాణికుల కోసం కూడా భారతీయ రైల్వే వివిధ మినహాయింపులను ఇచ్చింది.

**క్యాన్సర్ రోగులకు రాయితీ**

రైళ్ళలో ప్రయాణం చేసే రోగులకు రాయితీలు ఉన్నాయన్న విషయం చాలా మందికి తెలీదు. మరి ఆ మినహాయింపుల గురించి ప్రస్తుతం మనం తెలుసుకుందాం. రైళ్లలో ప్రయాణం చేసే క్యాన్సర్ రోగులకు 75% డిస్కౌంట్ ను రైల్వే అందిస్తుంది. సెకండ్ క్లాస్, ఫస్ట్ క్లాస్, మరియు ఏసీ చైర్ కార్లలో ప్రయాణం చేసే వారికి 75% డిస్కౌంట్ ఇస్తుంది. స్లీపర్, థర్డ్ ఏసీ ప్రయాణంలో 100% తగ్గింపు లభిస్తుంది.

**ఈ రోగాలతో బాధ పదేవారికీ మినహాయింపు**

ఫస్ట్ ఏసీ మరియు సెకండ్ ఏసీ కోచ్ లో ప్రయాణం చేసే వారికి 50 శాతం మినహాయింపు ఇస్తుంది. ఎయిడ్స్ రోగులకు సెకండ్ క్లాస్ లో 50% తగ్గింపు ఇస్తుంది. టీబీ మరియు లూపాస్ వల్గారిస్ తో బాధపడే వారికి సెకండ్ క్లాస్ స్లీపర్ క్లాస్ మరియు ఫస్ట్ క్లాస్ లో 75% తగ్గింపు ఇస్తుంది.

**హార్ట్, కిడ్నీ, తలసేమియా పేషెంట్ లకూ రాయితీ**

తల సేమియా పేషెంట్లకు, హార్ట్ పేషెంట్లకు, కిడ్నీ పేషెంట్లకు ఏసీ క్లాస్, ఏ సి థర్డ్ , ఏ సి చైర్ కార్లలో ప్రయాణం పైన 75% మినహాయింపు ఇస్తుంది. అంతేకాదు ఫస్ట్ ఏసీ, సెకండ్ ఏసీలలో 50% తగ్గింపు ఇస్తుంది. హేం ఫిలియా పేషెంట్లకు సెకండ్ క్లాస్, స్లీపర్ క్లాస్, ఫస్ట్ క్లాస్, ఏసి చైర్ కార్లలో 75% రాయితీని ఇస్తుంది.

**సైకిల్ సెల్ ఎనీమియా, ఓస్టోమి పేషెంట్ లకు మినహాయింపు**

సికిల్ సెల్ ఎనీమియా తో బాధపడే వారికి స్లీపర్ క్లాస్, ఏసీ చైర్ కార్, ఏసీ థర్డ్ టైర్ ,ఏసీ టూ టైర్ క్లాసులలో 50 శాతం రాయితీ ఇస్తుంది. ఓస్టోమి పేషంట్లకు ఎం ఎస్ టి, క్యూ ఎస్టి పై 50% తగ్గింపునిస్తుంది. అయితే చాలా మంది రోగులకు ఈ విషయం తెలియదు, అందుకే అందరూ ఈ విషయం తెలుసుకుని అవసరమైన వారికి చెప్తే చాలా మంది రోగులకు రైల్వే అందిస్తున్న ఈ రాయితీలు కాస్త వారికి ఆర్థిక ఉపశమనం కలిగిస్తాయి.

# పవన్ టీంలోకి అమ్రపాలీ - కీలక బాధ్యతలు..!



అమరావతి : ఐఏఎస్ అమ్రపాలీ ఏపీలో విధులు నిర్వహించనున్నారు. అమ్రపాలీని ఏపీలో రిపోర్ట్ చేయాలని డీఓపీటీ ఇచ్చిన ఆదేశాల పైన న్యాయ పోరాటం చేసారు. క్యాట్.. ఆ తరువాత హైకోర్టులోనూ పోరాటం చేసినా ఫలితం దక్కలేదు. తెలంగాణ ప్రభుత్వం అమ్రపాలీని రిలీవ్ చేసింది. ఏపీ ప్రభుత్వంలో అమ్రపాలీకి దక్కే పోస్టు పైన అధికార వర్గాల్లో చర్చ మొదలైంది. ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ టీంలోకి అమ్రపాలీని నియమించనున్నట్లు తెలుస్తోంది. ఈ రోజు లేదా రేపు ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ కానున్నట్లు సమాచారం.

**ఏపీలో పోస్టింగ్స్**

ఐఏఎస్ అధికారి అమ్రపాలీ ఇప్పుడు ఏపీ ప్రభుత్వంలో కొత్తగా బాధ్యతలు నిర్వహించనున్నారు. విశాఖ తన స్వస్థలంగా అమ్రపాలీ డీఓపీటీకి ఇచ్చిన వివరాల్లో పేర్కొనటంతో ఏపీకి కేటాయిస్తూ తాజాగా ఉత్తర్వులు వెలువడ్డాయి. తెలంగాణలో పని చేస్తున్న అమ్రపాలీని ఏపీకి కేటాయించటంతో న్యాయ పోరాటం చేసారు. అమ్రపాలీతో సమా మిగిలిన అధికారులు క్యాట్, హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ముందుగా డీఓపీటీ ఇచ్చిన ఆదేశాల మేరకు కేటాయించిన ప్రాంతంలో విధుల్లో చేరాలని..ఆ తరువాత వాదనలు వింటామని స్పష్టం చేసింది. దీంతో, తెలంగాణ నుంచి రిలీవ్ అయిన అమ్రపాలీతో సహా ఇతర అధికారులు ఏపీలో రిపోర్ట్ చేసారు.

**పవన్ టీంలోకి వెళ్తారా**

అమ్రపాలీ చురుకైన అధికారిగా పేరు ఉంది. దీంతో, ప్రభుత్వం కేంద్రం నుంచి రప్పించి కీలకమైన జీహెచ్ఎంసీ కమిషనర్ గా నియమించింది. గతంలో ప్రధాని కార్యాలయంలోనూ అమ్రపాలీ పని చేసారు. దక్షిణాది రాష్ట్రాల వ్యవహారాలను పర్యవేక్షించే వారు. ఇప్పుడు ఏపీకి కేటాయించటంతో అమ్రపాలీ సేవలు తన శాఖల్లో వినియోగించుకోవాలని పవన్ భావిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాల్లో చర్చ జరుగుతోంది. పవన్ డిప్యూటీ సీఎం హోదాలో తన శాఖలను ఏరి కోరి ఎంపిక చేసుకున్నారు. అదే విధంగా కేరళ్ కేడర్ కు చెందిన అధికారి మైలవరపు కృష్ణతేజను పట్టు బట్టి తన టీంలో చేర్చుకున్నారు. ఇప్పుడు అమ్రపాలీ విషయంలోనూ అదే విధంగా నిర్ణయం ఉంటుందని చెబుతున్నారు.

**సీఎస్ కు రిపోర్ట్**

పవన్ వద్ద ఇప్పుడు పంచాయతీరాజ్, తాగు నీటి సరఫరా, గ్రామీణాభివృద్ధి, సైన్స్ అండ్ టెక్నాలజీ, అడవులు, పర్యావరణం శాఖలు ఉన్నాయి. అమ్రపాలీకి ఏపీలో పోస్టింగ్ ఈ శాఖల్లోనే ఉంటుందని ఉన్నతాధికారులు భావిస్తున్నారు. తాజాగా తెలంగాణ రిలీవ్ చేసిన అధికారులు ఏపీ సీఎస్ కు రిపోర్ట్ చేసారు. ప్రస్తుతం హర్యానాలో ఉన్న సీఎం చంద్రబాబు, పవన్ అమరావతికి తిరిగి వచ్చిన తరువాత తెలంగాణ నుంచి ఏపీకి కేటాయించిన అధికారుల పోస్టింగ్స్ పైన నిర్ణయం తీసుకోనున్నారు. అయితే, ప్రత్యేకించి అమ్రపాలీకి కేటాయించే పోస్టింగ్ ఏంటనేది ఆసక్తిగా మారుతోంది.

# చంద్రబాబుకు భారీ షాకిచ్చిన జగన్.. వైసీపీలోకి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి!



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ఎన్నికల్లో వైసిపి ఓటమి పాలు కావడంతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఇక అప్పటినుంచి ఏపీలో వైసిపి నుండి ఎన్డీఏ కూటమిలోకి వలసలపర్వం ప్రారంభమైంది. అయితే తాజాగా చంద్రబాబుకు ఊహించని షాక్ తగిలింది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ముదునూరి మురళీకృష్ణంరాజు తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి నేడు మాజీ సీఎం జగన్ సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు.

**జగన్ పార్టీలో చేరిన టీడీపీ ముఖ్య నేత**

అధికార టిడిపికి షాక్ ఇచ్చి కాకినాడ జిల్లా పత్తిపాడు నియోజకవర్గానికి చెందిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి ముదునూరి మురళీకృష్ణంరాజు నేడు జగన్ సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ సీఎం జగన్ ఆయనకు పార్టీ కండువా కప్పి వైసిపి లోకి స్వాగతించారు. ప్రతిపాడు నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని ముదునూరి మురళీకృష్ణంరాజు ఈ సందర్భంగా వెల్లడించారు.

**ఏపీలో వైసీపీలోకి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ముదునూరి చేరిక వెనుక**

అయితే అందరూ అధికార పార్టీ వైపు చూస్తున్న క్రమంలో అధికార పార్టీలో ఉన్న నేత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వైపు చూసి నేడు ఆ పార్టీలో చేరడం రాష్ట్ర వ్యాప్తంగా ఆసక్తికరంగా మారింది. ఇదిలా ఉంటే ముదునూరి మురళీకృష్ణంరాజు ప్రత్తిపాడులో స్థానికంగా ఉన్న పార్టీలో అంతర్గత విభేదాల నేపథ్యంలో టీడీపీ కి గుడ్ బై చెప్పారని తెలుస్తుంది.

**గతంలో వైసీపీ నుండి టీడీపీ లోకి ముదునూరి**

2023లో ఏప్రిల్ నెలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి టిడిపిలో చేరిన ముదునూరి మురళి కృష్ణంరాజు కు తెలుగుదేశం పార్టీ కీలక పదవిని కట్టబెట్టింది, టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా, అమలాపురం నియోజకవర్గం టిడిపి పరిశీలకుడిగా ఆయనను నియమించారు. ముదునూరి మురళీకృష్ణంరాజు పార్టీలో చేరినప్పటి నుంచి తెలుగుదేశం పార్టీలో విభేదాలు మొదలయ్యాయి. ఆయన రాకను స్వాగతించని ప్రత్తిపాడు నియోజకవర్గ నాయకులు ఆయన పైన తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు.

**పార్టీకి ద్రోహం చేశారని ముదునూరిపై ఆరోపణలు**

అంతేకాదు ప్రత్తిపాడు నియోజకవర్గం లో ఎన్నికల సమయంలో మురళీకృష్ణంరాజు తెలుగుదేశం పార్టీకి ద్రోహం చేశారని, ప్రత్తిపాడు అభ్యర్థి వరుపుల సత్యప్రభ కోసం పనిచేయకుండా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల కోసం ఆయన డబ్బులు పంచారని ఆయన పైన సంచలన ఆరోపణలు చేశారు. ఈ క్రమంలో ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేసి, పార్టీ నుంచి పొందిన పదవులు ఉన్న రద్దు చేయాలని కూడా వారు డిమాండ్ చేశారు.

**చంద్రబాబుకు జగన్ ఊహించని షాక్**

ఈ క్రమంలోనే తెలుగుదేశం పార్టీ నేతల తీవ్ర వ్యతిరేకత నేపథ్యంలో తాజా పరిణామాలతో ఆయన టిడిపికి గుడ్ బై చెప్పి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇక వైసీపీలోకి ముదునూరి మురళీ కృష్ణంరాజు చేరికతో, తాజా పరిణామంతో చంద్రబాబుకు జగన్ ఊహించని షాక్ ఇచ్చినట్లయ్యింది.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ప్రపంచవ్యాప్తంగా వ్యాక్సిన్ డోసుల తయారీ 50% భారత్‌లోనే: కేంద్ర ఆరోగ్య కార్యదర్శి



అమరావతి : భారతదేశంలో వ్యాక్సిన్ తయారీ రంగంలో అగ్రగామిగా నిలిచింది. అనేక రకాల సాంప్రదాయిక వ్యాక్సిన్‌ల ఉత్పత్తికి కేంద్రీకృతమై ఉంది. స్వయం సమృద్ధితో పాటు నికర ఎగుమతిదారుగా, వివిధ దేశాలకు వ్యాక్సిన్‌లను సరఫరా చేయడంలో ప్రపంచ అగ్రగామిగా మారింది. సాంకేతికంగా మరింత అధునాతన తయారీ ప్రక్రియలను అనుసరించే ఇతర సురక్షితమైన, సమర్థవంతమైన వ్యాక్సిన్‌లు మార్కెట్లో అందుబాటులోకి వచ్చాయి. వాటి పెరుగుదల భారత దేశాన్ని ఎగుమతిపై ఆధారపడేలా చేసింది. 2000వ దశకం ద్వితీయార్థంలో ప్రభుత్వ రంగ తయారీ సామర్థ్యం తక్కువగా ఉన్నప్పుడు, దిగుమతి చేసుకున్న వ్యాక్సిన్‌లకు భారతదేశం పెద్ద మార్కెట్‌గా మారింది. ఇటీవలి వరకు ఎగుమతి ప్రతికూలంగా ప్రభావితమైంది. అంటు వ్యాధుల వల్ల సంభవించే మరణాలు, అనారోగ్యాలను తగ్గించడంలో టీకాలు క్రియాశీలకంగా మారాయి. ఇందుకోసం వినియోగించే వ్యాక్సిన్స్ అత్యంత ఖర్చుతో కూడుకున్నవి. ప్రపంచవ్యాప్తంగా వ్యాధుల నుండి ఏటా దాదాపు 6 మిలియన్ల మరణాలను టీకాలు నిరోధిస్తుంది. ఈ నేపథ్యంలో ప్రపంచ వ్యాప్తంగా టీకాలకు బాగా డిమాండ్ పెరిగింది. మరీ ముఖ్యంగా కరోనా తర్వాత వ్యాక్సిన్ల ప్రాముఖ్యత మరింత పెరిగింది. కంటికి కనిపించని కరోనా భూతం సృష్టిస్తున్న సమస్యలు అన్ని ఇన్నీ కావు. పిట్టల్లా ప్రాణాలు కబళించిన ఆ మహమ్మారికి విరుగుడుగా టీకాలు అందుబాటులోకి వచ్చాయి. కరోనా కలిగించిన సమస్య నుంచి రక్షించడంలో ప్రపంచానికి అత్యధిక టీకాలు అందిచిన ఘనత భారత దేశానిదే. వ్యాక్సినేషన్‌లో భారత్ అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. గ్లోబల్ హెల్త్‌కేర్ ల్యాండ్‌స్కేప్‌లో భారతదేశం చాలా కాలంగా కీలక పాత్రను పోషిస్తోంది. ఇటీవలి పరిణామాలు "ప్రపంచ ఫార్మసీ"గా దేశ ఖ్యాతిని విజయవంతంగా నిలుపుకున్నాయి. ఫార్మాస్యూటికల్స్, హెల్త్‌కేర్ రంగాలలో దేశం ముఖ్య పాత్రను పోషిస్తోంది. గత ఏడాది కాలంలోనే ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది బిలియన్ల వ్యాక్సిన్ డోస్‌లను తయారు చేసి పంపిణీ చేసింది భారత్. వాటిలో సగం భారత్‌లోనే తయారయ్యాయని కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి పుణ్య సలీల శ్రీవాస్తవ తెలిపారు. తాజాగా యుఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్ ఫోరమ్ నిర్వహించిన వార్షిక ఇండియా లీడర్‌షిప్ సమ్మిట్ 2024 లో ఆమె ప్రసంగించారు. భారతదేశం ఫార్మాస్యూటికల్స్‌లో గ్లోబల్ లీడర్‌గా అవతరించిందని, మూడవ అతిపెద్ద ఉత్పత్తిదారుగా, జనరిక్ ఔషధాల కీలక సరఫరాదారుగా ఉందని పుణ్య స్పష్టం చేశారు. భారతదేశం ఫార్మాస్యూటికల్స్‌లో గ్లోబల్ లీడర్‌గా అవతరించిందని, మూడవ అతిపెద్ద ఉత్పత్తిదారుగా, జనరిక్ ఔషధాల యొక్క కీలక సరఫరాదారుగా ఉందని పుణ్య చెప్పారు. ఫార్మా రంగం విజయం ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలకు గణనీయమైన పొదుపును పెంచింది. ఇందులో US ఆరోగ్య సంరక్షణ వ్యవస్థకు చెప్పుకోదగ్గ సహకారం కూడా ఉందన్నారు. టీకా ఉత్పత్తిలో భారతదేశ వాటాను మాత్రమే కాకుండా, సరసమైన మందుల కీలక సందర్భంలో, ప్రపంచ ఆరోగ్య సంరక్షణను అభివృద్ధి చేయడంలో భారతదేశం పాత్రను కీలకమైందని పుణ్య పేర్కొన్నారు. కేవలం ఒక్క సంవత్సరంలోనే నాలుగు బిలియన్ల వ్యాక్సిన్ డోస్‌లను తయారు చేసి పంపిణీ చేయగల భారతదేశ సామర్థ్యం చిన్నదేమీ కాదు. ఈ సాఫల్యం భారతదేశ పారిశ్రామిక సామర్థ్యాన్ని, రవాణా సామర్థ్యాన్ని ప్రదర్శిస్తోంది. ముఖ్యంగా COVID-19 మహమ్మారి, ఇతర ప్రజారోగ్య సవాళ్ల నేపథ్యంలో. వ్యాక్సిన్‌ల వేగవంతమైన ఉత్పత్తి చేసి ప్రపంచానికి అందించిన ఘటన భారత్‌ది. చారిత్రాత్మకంగా, భారతదేశ ఔషధ పరిశ్రమ జనరిక్ ఔషధాలను ఉత్పత్తి చేయడంలో ప్రధాన పాత్ర పోషిస్తోంది. యునైటెడ్ స్టేట్స్ వెలుపల అత్యధిక సంఖ్యలో US FDA-ఆమోదించిన ఫార్మాస్యూటికల్ ప్లాంట్‌లతో, భారతదేశం ప్రపంచ సరఫరాలో విశ్వసనీయ భాగస్వామి. ప్రపంచ ఆరోగ్య సంరక్షణ ప్రదాతగా దాని పాత్రను మరింత ధృవీకరిస్తూ ప్రపంచానికి వ్యాక్సిన్‌లు అవసరమైనప్పుడు సమర్థవంతంగా స్పందించడానికి ఈ బలమైన పునాది భారతదేశం. ఇక పరిమిత ఆరోగ్య సంరక్షణ బడ్జెట్‌లతో అభివృద్ధి చెందుతున్న దేశాల కోసం, భారతదేశం జెనరిక్ మందులు ఖరీదైన బ్రాండెడ్ ఔషధాలకు ప్రాణాలను రక్షించే ప్రత్యామ్నాయాలను అందిస్తాయి. తక్కువ ఖర్చుతో కూడిన పరిష్కారాలను ఉత్పత్తి చేయడం ద్వారా, అవసరమైన ఔషధాలను కొనుగోలు చేయలేని మిలియన్ల మంది ప్రజలకు అందుబాటులో ఉండేలా భారతదేశం మెడిసిన్ ప్రాణదాతగా నిలుస్తున్నాయి. ప్రతి ఒక్కరికీ ఆరోగ్య సంరక్షణను అందించడానికి ప్రపంచ ప్రయత్నంలో ఈ సహకారం ముఖ్యమైన అంశం. అలాగే ఆరోగ్య సంరక్షణలో భారతదేశం-యుఎస్ భాగస్వామ్యం ఉమ్మడి ఆరోగ్య సవాళ్లను పరిష్కరించడానికి సహకార ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు పుణ్య పేర్కొన్నారు.

# రాయితీ ఇచ్చేద్దాం.. తుక్కుగా మార్చేద్దాం..

హైదరాబాద్: 15 ఏళ్లు దాటిన వాహనాలను తుక్కుగా మార్చాలనే కేంద్రం నిర్ణయానికి అనుగుణంగా గ్రేటర్ చుట్టూ మూడు ప్రాంతాల్లో తుక్కు కేంద్రాల ఏర్పాటుకు రవాణాశాఖ చర్యలు చేపడుతోంది. శంషాబాద్ నందిగామ, వర్గల్, తూప్రాన్‌లో వీటి ఏర్పాటుకు ప్రాథమికంగా పరిశీలన చేసింది. ఇప్పటికే ఓ ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీతో పాటు మరో రెండు కంపెనీలు రిజిస్టర్ వెహికల్ తుక్కు కేంద్రాల ఏర్పాటుకు ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం. గ్రేటర్ వ్యాప్తంగా 15 ఏళ్లు దాటిన వాహనాలు 18 లక్షలు ఉన్నట్లు అంచనా. ప్రస్తుతం 15 ఏళ్లు దాటిన వాహనాలను ఫిట్‌నెస్ చేసిన తర్వాత హరిత పన్ను చెల్లించి, మరో అయిదేళ్లు నడుపుకోవచ్చు. తుక్కు పాలసీ కింద.. ఈ వాహనాలను తుక్కుగా మార్చాలి. ఇది నిర్బంధం కాకపోవడంతో ఎంతమంది స్వచ్ఛందంగా ముందుకొస్తారనేది అనుమానమే. స్వచ్ఛందంగా ముందుకొచ్చి.. తుక్కు కింద మార్చితే.. కొత్త వాహనాలు కొనుగోలు సందర్భంగా రాయితీలు ఇవ్వనున్నారు. తుక్కుకు ఖరీదు కట్టి, అందులో కొంతమేర యజమానులకు చెల్లిస్తారు.



**వింటేజ్ వాహనాలపై రాని స్పష్టత..**

తుక్కు పాలసీ నేపథ్యంలో వింటేజ్ వాహనాలు ఏం చేస్తారనేది దానిపై ఎక్కువ మంది ఆరా తీస్తున్నారు. నగరంలో 15 ఏళ్లు, అంతకంటే ఎక్కువ ఏళ్లు దాటిన కార్లు, ఇతర వాహనాలు ఉన్నాయి. పూర్వీకుల నుంచి వచ్చిన ఆస్తిగా చాలామంది వీటిని జాగ్రత్తగా కాపాడుకుంటున్నారు. గ్రేటర్‌వ్యాప్తంగా 50 వేల వరకు ఇలాంటి వాహనాలు ఉన్నట్లు అంచనా. తుక్కు పాలసీ నేపథ్యంలో వింటేజ్ వాహనాలపై ప్రత్యేక నిర్ణయం తీసుకుంటారా? లేదా అనే విషయంలో స్పష్టత లేదు. గ్రీన్ ట్యాక్స్ చెల్లించి కొందరు ఈ వాహనాలను వినియోగిస్తున్నారు. మరికొందరు అసలు బయటకే తీయడం లేదు. త్వరలో వింటేజ్ వాహనాలకు సంబంధించి విధివిధానాలపై స్పష్టత వస్తుందని ఓ అధికారి తెలిపారు.

# పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఘనంగా గ్యార్మీ వేడుకలు



అనంతపురం: అనంతపురం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని మహబూబ్ సుబహాని దర్గాలో గ్యార్మీ వేడుకలను బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎస్పీ పి.జగదీష్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ, ముస్లిం, క్రిస్టియన్లకు సంబంధించిన ప్రార్థనా మందిరాలు ఒకే చోట ఉండడం ముదావహమన్నారు. ఆయా మతాలకు సంబంధించిన ముఖ్యమైన పర్వదినాలు జిల్లా పోలీసుశాఖ ఘనంగా నిర్వహిస్తుండటం ఆనవాయితీగా వస్తోందన్నారు. అందరూ కలిసిమెలసి హెూదాలు మరచి ఒకే చోట భోజనం చేయడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ డివి.రమణమూర్తి, ఏఆర్ అదనపు ఎస్పీ మునిరాజ, డీఎస్పీలు వి.శ్రీనివాసరావు, రవికుమార్, మహబూబ్ బాషా, సిఐలు క్రాంతికుమార్, శ్రీకాంత్, శాంతిలాల్, రామకృష్ణారెడ్డి, ప్రతాప్ రెడ్డి, ఇస్మాయిల్, దేవానంద్, ఆర్ఐలు రెడ్డెప్పరెడ్డి, రాముడు, లీగల్ అడ్వయిజర్ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్పీ సిసి ఆంజనేయ ప్రసాద్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ఎస్ఐ జాఫర్, గాండ్ల హరినాథ్, లక్ష్మీనారాయణ, సరోజ, దర్గా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అమెజాన్ ప్రైమ్ వీడియోలోనూ ఇకపై యాడ్స్.. వచ్చే ఏడాది నుంచే

అమరావతి : ప్రముఖ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియో ఆదాయాన్ని పెంచుకొనేందుకు సిద్ధమైంది. ఇప్పటివరకు తన స్ట్రీమింగ్ వేదికగా ఎటువంటి యాడ్స్ అందించని ప్లాట్‌ఫామ్ త్వరలోనే ప్రకటనలు జోడించాలని చూస్తోంది. ఈవిషయాన్ని అమెజాన్ తన వెబ్‌సైట్ ద్వారా ప్రకటించింది. ఒకవేళ యాడ్- ఫ్రీ కంటెట్ కావాలనుకొనేవారు అధిక ధరతో తీసుకొచ్చే సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ ఎంచుకోవాల్సి ఉంటుంది. అమెజాన్ ప్రైమ్ వీడియో ఇప్పటికే ఆస్ట్రేలియా, కెనడా, మెక్సికో, బ్రిటన్, అమెరికాతో పాటు పలు యూరోపియన్ దేశాల్లోని యూజర్లకు ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లో యాడ్స్‌ను జోడించింది. వచ్చే ఏడాది నాటికి ఈ ప్రకటనల్ని భారత్‌లోనూ ప్రవేశపెట్టాలని చూస్తోంది. అంటే ఇకపై సినిమాలు, షోలు చూస్తున్న సమయంలో ఈ యాడ్స్ దర్శనమివ్వనున్నాయి. ఒకవేళ ప్రకటనలు వద్దనుకుంటే యాడ్-ఫ్రీ సబ్‌స్క్రిప్షన్‌ను తీసుకోవాల్సి ఉంటుంది. అయితే ఇతర వేదికల కంటే యాడ్స్ తక్కువగానే ఉంటాయని కంపెనీ తెలిపింది. అయితే కొత్త ప్లాన్ వివరాలు త్వరలో ప్రకటించనున్నట్లు వెల్లడించింది. వచ్చే ఏడాదిలో ఎప్పటినుంచి ప్రైమ్ వీడియో యాడ్స్ జోడించనుందనే విషయాన్ని కంపెనీ వెల్లడించలేదు. అయితే యాడ్-ఫ్రీ సబ్‌స్క్రిప్షన్ గురించి పూర్తి వివరాలు, ప్రకటనలు యాడ్ చేసే ముందే చందాదారులకు తెలియజేస్తామని స్ట్రీమింగ్ వేదిక వెల్లడించింది. ఈ కొత్త మార్పు అమెజాన్ ప్రైమ్‌లైట్ మెంబర్లపై ఎటువంటి ప్రభావం చూపదు.




# నాకు స్ఫూర్తినిచ్చిన వ్యక్తి ఎంజీఆర్ : డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



అమరావతి : అన్నాడీఎంకే పార్టీ 53వ వార్షికోత్సవం సందర్భంగా.. ఆ పార్టీ నాయకత్వానికి, నేతలకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఎక్స్ వేదికగా ఎంజీఆర్, జయలలిత ఫొటోలను షేర్ చేసి ఓ పోస్ట్ చేశారు. 1972, అక్టోబర్ 17న పురచ్చి తలైవర్ గా పిలుచుకునే ఎంజీఆర్ అన్నాడీఎంకే ను స్థాపించారని, ఆయన కృషితో ఈ పార్టీ తమిళనాట తిరుగులేని రాజకీయశక్తిగా ఎదిగిందన్నారు. తాను అత్యంత గౌరవంగా చూసే నాయకుల్లో ఎంజీఆర్ ఒకరని తెలిపారు. పేదల అభ్యున్నతికి కట్టుబడి, ప్రతి వ్యక్తి గౌరవంగా జీవించే హక్కు ఉందని భరోసా ఇచ్చారన్నారు. ఆయన దూరదృష్టి పాలన, సంక్షేమ అభివృద్ధే తమిళనాడును దేశంలో అత్యంత సంపన్న రాష్ట్రాల్లో ఒకటిగా నిలబెట్టిందన్నారు. ఆయన నాయకత్వం తక్షణ అవసరాలను తీర్చడమే కాకుండా.. స్థిరమైన పురోగతికి బలమైన పునాది వేసిందన్నారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి ఆయన నిబద్ధత శాశ్వత వారసత్వంగా నిలిచిపోయిందని పేర్కొన్నారు పవన్ కల్యాణ్. ఎంజీఆర్ పాలన తనకెప్పటికీ స్ఫూర్తినిస్తూనే ఉందని, అలాగే ఉంటుందని తెలిపారు. అసాధా రణమైన నాయకత్వంతో.. ఎంజీఆర్ దార్శనికతను పురచ్చి తలైవిగా పిలుచుకునే జయలలిత ముందుకు తీసుకెళ్లారని కొనియాడారు పవన్ కల్యాణ్. జయలలిత పరిపాలనలో ఎంజీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే కాకుండా ప్రజల్లో అమ్మగా శాశ్వతమైన గౌరవాన్ని సొంతం చేసుకున్నారని గుర్తు చేశారు. అమ్మ క్యాంటీన్లతో ప్రజల ఆకలిని తీర్చిన అన్నపూర్ణగా నిలిచిపోయారని, పొరుగు రాష్ట్రాలతో సామరస్య సంబంధాలను పెంపొందించడంలో ఆమె చేసిన కృషి, తెలుగు భాషపట్ల ఆమెకున్న గౌరవం ఎప్పటికీ మరచిపోలేనివన్నారు. పళనిస్వామి, పన్నీర్ సెల్వం సైతం అన్నాడీఎంకే కోసం ఎనలేని కృషి చేశారన్నారు. జయలలిత మరణం తర్వాత పన్నీర్ సెల్వం సీఎంగా బాధ్యతలు చేపట్టి ప్రభుత్వాన్ని సమర్థవంతంగా నడిపించాలని, ఆమె అడుగుజాడల్లో ఇప్పటికీ నిజాయితీగా నడుస్తున్నారన్నారు. తమిళనాడు ప్రజలకు సేవ చేయడం, ఎంజీఆర్ ఆశయాలను నెరవేర్చడం, ప్రజా ఆకాంక్షలను తీర్చడం, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో అన్నాడీఎంకే మరిన్ని శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. తమిళ భాష, సంస్కృతి పట్ల తనకు అపారమైన గౌరవం ఉందని, తమిళుల అలుపెరగని పోరాట పటిమ అంటే గౌరవమని చెప్పారు.

# దేశవ్యాప్తంగా విమానాలకు బాంబు బెదిరింపులు.. కాల్ చేసింది ఎవరో తెలిసి షాక్!

అమరావతి : ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా పన్నెండు బెదిరింపులు, అది కూడా మూడు రోజుల్లో!.. విమానాలను పేల్చేస్తాం అంటూ బెదిరించడం.. ఆ తర్వాత గమ్మునుండటం! ఇలా, పలు విమాన సర్వీసులకు బెదిరింపులు రావడం దేశంలో కలకలం రేపింది. బాంబు బెదిరింపులతో రెండు మూడు విమానాలను ఎమర్జెన్సీ ల్యాండింగ్ సైతం చేయాల్సి వచ్చింది. బెంగళూరు ఫ్లైట్‌ను ఢిల్లీలో.. ముంబై-ఢిల్లీ విమానాన్ని అహ్మదాబాద్‌లో అత్యవసరంగా దించారు. దాంతో, వేలాదిమంది ప్రయాణికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. దేశీయ సర్వీసులతోపాటు అంతర్జాతీయ విమానాలకు బాంబు బెదిరింపులు రావడంతో అమెరికా తీవ్రంగా రియాక్ట్ అయ్యింది. ఇది చాలా ఆందోళనకరమైన విషయం అంటూ ఘాటు వ్యాఖ్యలు చేసింది. దాంతో, ఈ బాంబు బెదిరింపులను తీవ్రంగా తీసుకుంది కేంద్రం. ఏకంగా పార్లమెంటరీ కమిటీయే దీనిపై సమావేశమైంది. మూడు రోజులుగా వరుస బెదిరింపులు రావడంపై సీరియస్‌గా చర్చించింది. అయితే, ఈ బెదిరింపులు వెనక ఒక మైనర్ ఉన్నట్టు ప్రాథమికంగా గుర్తించిన పోలీసులు షాక్. ఆ పిల్లాడిని చండీగఢ్‌లో అదుపులోకి తీసుకున్న ముంబై పోలీసులు జువైనల్ హెూమ్‌లో అప్పగించారు. విమానాలకు బెదిరింపు కాల్స్ రావడంతో సీరియస్ తీసుకుని దర్యాప్తు ముమ్మరం చేశారు పోలీసులు. దీంతో ఫ్రెండ్ అకౌంట్ నుంచి ఈ బెదిరింపు మెసేజ్‌లను పెట్టినట్టు గుర్తించారు ముంబై పోలీసులు. ఎందుకు అలా చేశాడో కూపీలాగే పనిలో ఉన్నారు అధికారులు. అయితే, బాంబు బెదిరింపు కాల్స్ కారణంగా దేశీయ, అంతర్జాతీయ సర్వీసులు దెబ్బతిన్నట్టు పౌర విమానయాన మంత్రి రామ్మోహన్‌నాయుడు చెప్పారు. భద్రతా చర్యలను మరింత మెరుగుపర్చేందుకు ప్రపంచ భద్రత ఏజెన్సీలతో సమన్వయం చేసుకుంటున్నట్టు చెప్పుకొచ్చారు. ప్రయాణికుల భద్రతే తమ మొదటి ప్రాధాన్యత అన్నారు రామ్మోహన్‌నాయుడు.




# జమ్మూకాశ్మీర్ డిప్యూటీ సీఎంగా సురీందర్ చౌదరి



న్యూఢిల్లీ : జమ్మూకాశ్మీర్‌లో నూతన ప్రభుత్వం కొలువుదీరింది. ఒమర్ అబ్దుల్లా జమ్మూకాశ్మీర్ ముఖ్యమంత్రిగా బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. ఒమర్ అబ్దుల్లాతో పాటు మరో ఐదుగురు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ, ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్, పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఇక సురీందర్ చౌదరిని జమ్మూకాశ్మీర్ డిప్యూటీ సీఎంగా ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఎన్నుకున్నారు. సుపరిపాలన అందించేందుకు సురీందర్ చౌదరిని ఎన్నుకున్నట్లు ఒమర్ అబ్దుల్లా తెలిపారు. సురీందర్ కుమార్ చౌదరి (56) నౌషెరా నియోజకవర్గం నుంచి నేషనల్ కాన్ఫరెన్స్ ఎమ్మెల్యేగా ఉన్నారు. 2014లో అసెంబ్లీ ఎన్నికల్లో పీడీపీ టికెట్‌పై పోటీ చేసి ఓడిపోయారు. అలా ఆయన రాజకీయాల్లోకి వచ్చారు. 2022లో పీడీపీని వీడి బీజేపీలో చేరారు. గతేడాది ఎన్‌సీలో చేరారు. 12వ తరగతి వరకు చదువుకున్నారు. ఇటీవల జరిగిన జమ్మూకాశ్మీర్ ఎన్నికల్లో ఎన్సీ-కాంగ్రెస్ కూటమి విజయం సాధించింది. జమ్మూ కాశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చేయబడిన తర్వాత.. లడఖ్ కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించిన తర్వాత 2019 నుంచి ఎన్నికైన మొదటి ప్రభుత్వం ఇదే. 90 స్థానాలకు గాను నేషనల్ కాన్ఫరెన్స్ 42 స్థానాల్లో గెలుపొందగా.. కూటమి భాగస్వామ్య పక్షమైన కాంగ్రెస్ ఆరింటిని కైవసం చేసుకుంది. ఐదుగురు సభ్యులను లెఫ్టినెంట్ గవర్నర్ నామినేట్ చేశారు.

# రికార్డు సృష్టించిన పీసీసీ అధ్యక్షుడు మహేష్

హైదరాబాద్ : తెలంగాణా పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సక్సెస్ అయినట్లేనా ? పార్టీవర్గాల ప్రకారం సక్సెస్ అయినట్లే. ఏ విషయంలో మహేష్ సక్సెస్ అయ్యారంటే మంత్రులను పార్టీ ఆఫీసు గాంధీభవన్ కు రప్పించటంలో. గడచిన నెలరోజుల్లో గాంధీభవన్ కు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, సీతక్క, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు హాజరయ్యారు. గతంలో మంత్రులుగా పనిచేసిన వాళ్ళెవరూ ఇపుడు మంత్రులు వస్తున్నట్లుగా గాంధీభవన్ కు వచ్చిన దాఖలాలు లేవు. వాళ్ళిష్ట ప్రకారం వస్తే వచ్చినట్లు లేకపోతే లేదంతే. అలాంటిది మంత్రులకు టైంటేబుల్ ఇచ్చి గాంధీభవన్ కు రప్పించిన ఒకే ఒక్కడుగా మహేష్ రికార్డు సృష్టించారు. కానీ ఇపుడు మాత్రం మంత్రులు పార్టీ ఆఫీసుకు ఎందుకని క్రమంతప్పకుండా టైంటేబుల్ ప్రకారం వస్తున్నట్లు ? ఎందుకంటే మహేష్ పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత రేవంత్ తో భేటీ అయ్యారు. మంత్రులందరినీ పార్టీ ఆఫీసుకు రప్పించాల్సిన అవసరాన్ని వివరించారు. మంత్రులు పార్టీ ఆఫీసుకు వచ్చి ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తే పార్టీనేతలు, క్యాడర్ కు ఎంతో ఉపయోగంగా ఉంటుందని చెప్పారు. తమ నియోజకవర్గాల్లో సమస్యలను మంత్రులకు వివరించి చెప్పటానికి సచివాలయంకు రావటంలో నేతలు, క్యాడర్ ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. మామూలుగా ప్రజావాణి కార్యక్రమం అంటే సామాన్య జనాల సమస్యల పరిష్కారంకోసం ఉద్దేశించిందన్న విషయం తెలిసిందే. కాబట్టి రెగ్యులర్ గా జరిగే ప్రజావాణి కార్యక్రమంలో అర్జీలు ఇవ్వటానికి మామూలు జనాలు భారీఎత్తున క్యూ కడుతున్నారు. అంతమంది మామూలు జనాలతో కలిసి పార్టీ నేతలు, క్యాడర్ మంత్రులను కలవటానికి పడుతున్నఇబ్బందులను తెలియజేశారు. కాబట్టి ప్రత్యేకంగా మంత్రులు గాంధీభవన్ కు వస్తే పార్టీ నేతలు, క్యాడర్ తమ నియోజకవర్గాల్లోని సమస్యలను వివరించేందుకు, పరిష్కారమయ్యేందుకు అవకాశం ఉంటుందని రేవంత్ కు మహేష్ వివరించి చెప్పారు. మహేష్ ప్రతిపాదనకు రేవంత్ కూడా సానుకూలంగా స్పందించి మంత్రివర్గ సమావేశంలోనే గాంధీభవన్లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించాలని మంత్రులందరినీ ఆదేశించారు. ప్రతీమంత్రి కచ్చితంగా గాంధీభవన్ లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించాల్సిందే అని గట్టిగా ఆదేశించారు. రేవంత్ ఆదేశాల ఫలితమే ప్రతివారం బుధవారం, శుక్రవారం ఇద్దరుమంత్రులు ప్రజావాణి కార్యక్రమంకు హాజరవుతున్నారు. గాంధీభవన్లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో అందుతున్న అర్జీలను మంత్రులు పరిష్కారం కోసం ఆయాశాఖల ఉన్నతాధికారులకు పంపుతున్నారు. గాంధీభవన్ నుండి మంత్రుల సిఫారసులతో వచ్చిన అర్జీలు కాబట్టి ఉన్నతాధికారులు కూడా కాస్త ప్రాధాన్యత ఇచ్చి చూస్తున్నారు.



# Bahraich murder accused killed in 'encounter' while fleeing to Nepal, another injured

One of the suspects in the Bahraich violence case, identified as Sarfaraz, died on Thursday after being shot by the Uttar Pradesh Police.Another suspect, Talib, was also shot as both attempted to escape to Nepal.Police told sources close to Network 18 that 5 people were arrested and two of them attempted to flee

Violence erupted in Maharajganjunder Mahsi tehsil on Sunday during a Durga Puja immersion procession over loud music being played near a place of worship. Ram Gopal Mishra (22) died from gunshot wounds. The incident led to widespread vandalism and arson, with mobs torching houses, shops, hospitals, and vehicles. Police have filed multiple FIRs and detained 55 suspects. Heavy security has been deployed in the town.The police have also issued a stern warning against the spread of rumours, urging the residents to prioritise communal harmony amid the ongoing efforts to restore peace in the area.Additional Superintendent of Police Pavitra Mohan Tripathi said in a video message, "In relation to the incident in Maharajganj on October 13, false information is being spread on social media to disrupt communal harmony. Claims that the deceased was electrocuted, attacked with a sword, or had his nails pulled out are baseless.""The post-mortem report confirmed that the cause of death was gunshot wounds. No other fatalities occurred in this incident. We request everyone to ignore rumours and refrain from spreading false information," Tripathi added.On resumption of internet services after four days, Mandal Deepak Soni, President, UP Udyog Vyapar Manadal, Bahraich chapter, said, "Internet has become essential for business just as air, water and light are for life. Even rickshaw pullers, vegetable vendors and small traders rely on online payment systems. The internet shutdown severely impacted business worth millions. Now, we expect improvement."

## The Cyclone hit at a speed of 45, heavy rain is expected in many states



A cyclonic storm has made landfall in the area of pressure in the southwest Bay of Bengal. It has hit the coast today (17 October 2024) morning at a speed of 45 kmph.Due to this, heavy rains are occurring from Chennai to Bengaluru.Winds are blowing at a speed of 50 to 60 kmph. The condition has become very bad due to heavy rains in Kerala, Andhra Pradesh, and Tamil Nadu for the last 3 days. The southern states are also in the grip of rain. Normal life has been disrupted.Due to continuous rain in Bengaluru, IT companies have given work-from-home facility to their employees. Schools and colleges have been closed due to rain. The same is the condition of Puducherry.

Heavy rain in Tamil Nadu

The Meteorological Department said that the highest rainfall was recorded in Tiruvalluvar, Tamil Nadu on Wednesday. 300 mm of rain was recorded here. At the same time, it rained throughout the day in Chennai, Royal Seema, coastal Andhra Pradesh, and Bengaluru. On Wednesday afternoon, Chennai in Tamil Nadu got relief from rain. However, torrential rain is expected even today. The Meteorological Department said that as the cyclonic circulation weakens in the Bay of Bengal. People will get relief from rain. An orange alert has been issued in Tamil Nadu by the Meteorological Department.

Weather conditions across the country today

According to a report by Skymet Weather, heavy rains may occur in Tamil Nadu, Kerala, southern interior Karnataka, and coastal areas of Andhra Pradesh today. Light to moderate rains may occur in Telangana and Konkan and Goa. Light to moderate rains are expected in Vidarbha, Marathwada, Madhya Maharashtra, southern Gujarat and southern Madhya Pradesh. Light rains may occur in Northeast India, Sikkim, Odisha, Chhattisgarh, south-eastern Rajasthan, Lakshadweep and Andaman and Nicobar Islands.

# Maharastrian man held for vandalising Muthyalamma temple in Secunderabad

On Monday, 14 October, Hyderabad witnessed a case of vandalism in the popular Muthyalamma temple in Secunderabad. The miscreant, identified as Salman Salim Thakur, a 30-year-old Maharastra native, was apprehended in the temple by the locals.Angered by the desecration of the deity's idol, the mob beat him up before the police intervened. He is facing numerous charges under the Bharatiya Nyaya Sanhita (BNS).

Salman's historyThe incident occurred at 4.30 am when residents near the temple woke up to some disturbance. Upon checking the temple, they found Salman.Salman allegedly entered the sanctum sanctorum of the temple and destroyed the temple's property. He had kicked the deity – Muthylamma's idol – multiple times before trying to take it off the pedestal as per the CCTV footage. Responding to the noise, and angered at the desecration of the temple, the locals apprehended Salman and beat him repeatedly. Despite being beaten, Salman refused to reveal his details or motive to the mob. Subsequently, the police intervened, shifting Salma n to a hospital before proceeding with the investigation.The investigation at Market Police Station, under whose jurisdiction the incident occurred, revealed that Salman Salim Thakur was a 30-year-old native of Mumbra, near Mumbai. He arrived in Hyderabad early in October to attend a month-long personality development course in Regimental Bazar, Secunderabad.The police further revealed that Salman was a B.E Computer Engineering Graduate. They noted that Salman's social media activity indicated that he was self-radicalised and grew a hatred towards the practices of the Hindu religion like idolatry. The investigation further revealed that Salman was involved in two other similar cases in Mahara shtra. First was in September 2022, when he entered a Ganesh Pandal with his footwear and got into an argument with the locals. Second, in Vasai-Virar where Salman trespassed into the Manokamna Siddhi Mahadev Temple and damaged the Shiva idol there.In both cases, he was booked under IPC Section 295(a) (Deliberate and malicious acts intended to outrage the religious feelings of any class by insulting its religion or religious beliefs) and BNS Section 298 (Injuring or defiling place of worship with intent to insult religion of any class), respectiv ely. The police had earlier filed an FIR against Salman under BNS Sections:


333 – House trespass after preparation for hurt, assault or wrongful restraint.

331(4) – Punishment for house trespass or housebreaking (imprisonment of 5 to 14 years and/or fine)

196 – Promoting enmity between different groups on grounds of religion, race, place of birth, residence, language, etc., and doing acts prejudicial to the maintenance of harmony.

298 – Injuring or defiling a place of worship with the intent to insult a religion of any class

299 – Deliberate and malicious acts, intended to outrage the religious feelings of any class by insulting its religion or religious beliefs.



Secunderabad MP and Union Coal and Mines Minister G Kishan Reddy arrived at the scene of vandalism on 14 October. In a statement on X, he raised concerns regarding similar instances in the city, deeming it the work of 'Anti-Hindu' forces. He blamed the state government's negligence for the incident, calling it a failure to maintain law and order.Speculating that there is a larger conspiracy at hand, he demanded a thorough investigation. Similar responses poured in on the internet with BRS working president KTR calling the incident deeply disturbing. "Such senseless acts are a blot on our city's tolerant fabric," his X post read, demanding immediate action against the miscreant and accountability from the government. Notably, the incident at Muthyalam ma temple comes in a series of similar communal cases in Telangana. On 11 October, unidentified miscreants vandalised the Durga idol at the Nampally Exhibition Grounds. Similarly, Puligutta Maisamma Temple in Laxmiguda was also vandalised by unidentified individuals in September. Earlier, miscreants destroyed the idols at Bhulakshmi Temple in Bhagyanagar as well.Chief Minister Revanth Reddy also doubles as Telangana's Home Minister among the other portfolios he holds.

# IRCTC Train Booking New Rules From 1st November: Details Here

The Indian Railway Catering and Tourism Corporation (IRCTC) has introduced new rules for train ticket reservations. These changes aim to enhance the booking experience for travellers.Understanding these updates is crucial for those planning to travel by train in India.

**Indian Railways changes advance booking rules**

One significant update is the reduction in the Advance Reservation Period (ARP). Travellers can now book tickets up to 120 days to 60 days (excluding the journey date) before the journey. Passengers will now be able to book IRCTC train tickets just 60 days in advance, down from the previous 120-day limit. This new regulation will take effect on November 1, 2024, as announced by Indian Railways. This change affects all classes of travel, including AC and non-AC coaches.

**Tatkal bookings**

Another important modification



involves Tatkal bookings. The Tatkal scheme allows last-minute ticket purchases, but now passengers must book these tickets one day before the journey. The booking window opens at 10 a.m. for AC classes and 11 a.m. for non-AC classes.

**IRCTC Refund and Cancellation Policies**

The IRCTC has also revised its refund policies. Passengers cancelling confirmed tickets will receive a refund after deducting cancellation charges. However, no refund will be provided if a confirmed ticket is cancelled within four hours of the train's departure.For waitlisted or RAC (Reservation Against Cancellation) tickets, passengers can cancel up to 30 minutes before departure to receive a full refund, minus service charges.

**Booking Platform Enhancements**

The IRCTC has improved its online booking platform to make it more user-friendly. Travellers can now use the website or mobile app to check seat availability, book tickets, and track their PNR status easily.Additionally, the platform now supports multiple payment options, including UPI, net banking, and credit/debit cards, providing flexibility for users during transactions. These changes are expected to impact frequent travellers who rely on advance bookings and last-minute plans. Understanding these rules will help them plan their journeys better and avoid inconveniences related to cancellations or refunds.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

రాయల్ స్పోర్ట్స్




రాయల్ సినిమా

## మెంటార్ విశ్వనాథన్ ఆనంద్‌పై గెలిచి.. సహచరుడి చేతిలో ఓడిన ప్రజ్ఞానంద




లండన్ వేదికగా జరుగుతున్న వరల్డ్ చెస్ మాస్టర్స్ 2024లో ప్రజ్ఞానంద సెమీస్‌లో ఓటమి పాలయ్యాడు. అంతకుముందు క్వార్టర్స్‌లో తన మెంటార్ విశ్వనాథన్ ఆనంద్‌ను ప్రజ్ఞానంద ఓడించాడు.అదే జోష్‌లో సెమీస్‌లో అడుగుపెట్టిన అతడికి అర్జున్ ఇరిగైసి నుంచి ఓటమి తప్పలేదు. ఇరిగైసి తొలి గేమ్‌ను గెలిచి ఆధిక్యం సాధించాడు. అయితే, రెండో గేమ్ డ్రాగా ముగించారు. దీంతో 1.5 - 0.5 తేడాతో అర్జున్ విజయం సాధించి ఫైనల్‌కు దూసుకెళ్లాడు. తుది పోరులో మాక్సిమ్ వాచీర్‌తో అర్జున్ తలపడనున్నాడు.

**గురువునే ఓడించినా..**

సెమీస్‌కు వచ్చే క్రమంలో ప్రజ్ఞానంద తన గురువు విశ్వనాథన్ ఆనంద్‌పై గత మంగళవారం జరిగిన పోరులో విజయం సాధించాడు. రెండు క్లాసికల్ గేమ్స్‌లో ఆనంద్, ప్రజ్ఞానంద తలపడ్డారు. రెండు గేమ్‌లూ డ్రాగా ముగిశాయి. తొలి గేమ్‌లో ప్రజ్ఞానంద తెల్ల పావులతో బరిలోకి దిగాడు. ఆనంద్ నల్లపావులతో ఆడి డ్రాగా ముగించాడు. ఇక రెండో గేమ్‌లో ఆనంద్ డిఫెన్స్‌కే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వగా ప్రజ్ఞానంద దూకుడుగా ఆడాడు. కానీ, అది కూడా డ్రా దిశగా సాగింది. విజేతను తేల్చే కీలకమైన (ఆర్మగెడ్డన్) పోరులో ఆనంద్‌ను ప్రజ్ఞానంద ఓడించాడు. ఆనంద్ నల్లపావులతో ఆడి.. డ్రా దిశగా తీసుకెళ్లినా ప్రజ్ఞానంద మాత్రం అంగీకరించలేదు. చివరికి ఆనంద్‌పై ప్రజ్ఞానంద ఆధిక్యం సాధించాడు.

## సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను వదిలేస్తున్నా..: డేల్ స్టెయిన్ కీలక నిర్ణయం



సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను వదిలేస్తున్నట్లు డేల్ స్టెయిన్ ప్రకటించాడు. గత సీజన్‌లోనే వ్యక్తిగత కారణాల వల్ల ఎస్ఆర్‌హెచ్‌కు దూరమైన అతడు. .కొత్త ఎడిషన్‌కు అందుబాటులో ఉండనని స్పష్టంచేశాడు. అయితే, సౌతాఫ్రికా 20 లీగ్‌లో సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్‌కు మాత్రం బౌలింగ్ కోచ్‌గా ఉంటానని వెల్లడించాడు. గత రెండుసార్లు ఈస్టర్న్ కేప్ ఛాంపియన్‌గా నిలిచింది. హ్యాట్రిక్ సాధించేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపాడు."క్రికెట్ అనౌన్స్‌మెంట్. సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ధన్యవాదాలు. గత కొన్నేళ్లుగా బౌలింగ్ కోచ్ అవకాశం ఇచ్చినందుకు రుణపడి ఉంటా. దురదృష్టవశాత్తూ ఐపీఎల్ 2025 సీజన్ కోసం ఎస్ఆర్‌హెచ్‌తో కలిసి పనిచేయలేకపోతున్నా. కానీ, ఎస్ఏ 20 లీగ్‌లో మాత్రం సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్‌తో పనిచేస్తా. ఇప్ప టికే మేం రెండుసార్లు విజేతగా నిలిచాం. దానిని హ్యాట్రిక్ చేస్తామన్న నమ్మకం ఉంది" అని స్టెయిన్ వెల్లడించాడు. డేల్ కేవలం కోచ్‌గానే కాకుండా సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకూ ప్రాతినిధ్యం వహించాడు. టైటిల్ విజేతగా నిలిచిన 2016 సీజన్‌తోపాటు 2018లో ఫైనల్స్‌కు వెళ్లడంలో డేల్ కీలక పాత్ర పోషించాడు. గత సీజన్‌లో డేల్ స్థానంలో న్యూజిలాండ్ మాజీ పేసర్ జేమ్స్ ఫ్రాంక్లిన్‌ను ఎస్ఆర్‌హెచ్ తాత్కాలిక బౌలింగ్ కోచ్‌గా నియమించింది. ఇప్పుడు డేల్ స్థానంలో అతడికే పూర్తిస్థాయి పగ్గాలు అప్పగించే అవకాశం లేకపోలేదు.

## సౌతాఫ్రికాతో టెస్టు.. నెరవేరనున్న షకీబ్ అల్ హసన్ కల

సొంత మైదానం మీర్పూర్‌లో చివరి టెస్టు మ్యాచ్ ఆడాలనుకున్న బంగ్లాదేశ్ ఆల్‌రౌండర్ షకిబ్ అల్ హసన్ కోరిక నెరవేరనుంది.అక్టోబర్ 21 నుంచి బంగ్లాదేశ్, సౌతాఫ్రికా మధ్య రెండు టెస్టుల సిరీస్ ప్రారంభం కానుంది. మిర్పూర్‌లోని షేర్-ఎ-బంగ్లా నేషనల్ స్టేడియం వేదికగా జరగనున్న తొలి టెస్టుకు బంగ్లాదేశ్ జట్టును ప్రకటించారు. ఇందులో షకీబ్ అల్ హసన్‌కు చోటు దక్కింది. దీంతో సొంతగడ్డపై చివరి టెస్టు ఆడాలనే అతని కల నెరవేరనుంది. ఇటీవల షకీబ్ అల్ హసన్ తన రిటైర్మెంట్ ప్రణాళికను వెల్లడించిన సంగతి తెలిసిందే. టీ20 క్రికెట్‌కు వీడ్కోలు పలికినట్లు ప్రకటించిన అతడు.. వచ్చే ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీతో వన్డే క్రికెట్‌కు గుడ్‌బై చెప్పనున్నట్లు తెలిపాడు. సౌతాఫ్రికాతో మ్యాచ్ ఆడలేకపోతే భారత్‌తో కాన్పూర్‌లో జరిగిన టెస్టు తన కెరీర్‌లో చివరిది కావొచ్చని చెప్పాడు.ఇటీవల భారత్‌తో రెండు టెస్టులు ఆడిన షకీబ్ నేరుగా అమెరికాకు చేరాడు. బంగ్లాలో అతడిపై హత్యాయత్నం కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఆ దేశంలో తలెత్తిన సంఘర్షణల నేపథ్యంలో ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. దానికి కారణం షేక్ హసీనా ప్రభుత్వమేనని ఆ యువకుడి తండ్రి కేసు పెట్టాడు. హసీనా పార్టీ తరఫున ఎంపీగా గెలిచిన షకిబ్‌పైనా కేసు నమోదైంది. దీంతో అతడు స్వదేశానికి వెళ్లకుండా యూఎస్‌కి చేరాడు. ఇప్పుడు సౌతాఫ్రికాతో టెస్టు ఎంపికైన అతడు త్వరలోనే స్వదేశానికి పయనం కానున్నాడు. బంగ్లాదేశ్‌లో చివరగా ఒకే టెస్టు మ్యాచ్ ఆడతానని, ఆ తర్వాత కుటుంబంతో అమెరికాకు వెళ్లి ఎప్పటికీ స్వదేశానికి తిరిగిరానని కొత్త ప్రభుత్వానికి షకిబ్ కొన్ని రోజుల కిందట లిఖితపూర్వకంగా తెలిపాడు.

## మంగళవారం డైరెక్టర్.. ఆ కాంబో క్యాన్సిల్?



'ఆర్ ఎక్స్ 100', 'మహా సముద్రం', 'మంగళవారం' సినిమాలతో దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న అజయ్ భూపతి నెక్ట్ మూవీ కోసం ప్లాన్ చేసుకుంటున్నారు. 'మంగళవారం' సీక్వెల్ ని ఇప్పటికే అజయ్ భూపతి ఎనౌన్స్ చేశారు. ఇది కాకుండా చియాన్ విక్రమ్ తనయుడు ధృవ్ విక్రమ్ హీరోగా ఒక ప్రాజెక్ట్ అనుకున్నారు. పాన్ ఇండియా లెవల్ లో ఈ సినిమా చేయాలని ప్లాన్ చేశారు. అతనికి కథ నేరేట్ చేయగా ఒకే చెప్పారనే ప్రచారం నడిచింది.పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ కూడా స్టార్ట్ అయినట్లు టాక్ వినిపించింది. అయితే ఎందుకనో ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ క్యాన్సిల్ అయ్యిందనే మాట వినిపిస్తోంది. ఇద్దరి మధ్య స్టోరీ చర్చలు ఇప్పటికే చాలా సార్లు జరిగాయంట. అయితే ఫైనల్ గా మూవీ సెట్ కాలేదని తెలుస్తోంది. అయితే ధృవ్ విక్రమ్ ఎందుకు ఈ ప్రాజెక్ట్ రిజక్ట్ చేశారనేది క్లారిటీ లేదు. ధృవ్ విక్రమ్ తప్పుకోవడంతో ఇప్పుడు అజయ్ భూపతి వేరొక హీరోని ఆ మూవీ కోసం వెతుక్కునే పనిలో ఉన్నారంట.ప్రస్తుతం ఇండస్ట్రీలో ఇదే విషయంపై చర్చ నడుస్తోంది. ఒకవేళ ధృవ్ విక్రమ్ తో క్యాన్సిల్ అయిన ప్రాజెక్ట్ హెూల్డ్ అయితే 'మంగళవారం' సీక్వెల్ ని అజయ్ భూపతి స్టార్ట్ చేసే అవకాశం ఉందనే మాట వినిపిస్తోంది. ఏది ఏమైనా మంచి టాలెంటెడ్ డైరెక్టర్ గా ఇమేజ్ తెచ్చుకున్న తర్వాత కూడా అజయ్ భూపతి సినిమా సినిమాకి చాలా లాంగ్ గ్యాప్ తీసుకోవడం అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తుందని ఇండస్ట్రీ మాట్లాడుకుంటున్నారు.అజయ్ భూపతి కొత్త సినిమా అప్డేట్ కోసం ఆయన సినిమాలు ఇష్టపడే ఫ్యాన్స్ వెయిట్ చేస్తున్నారు. అయితే అతను మాత్రం చాలా స్లో ఫేజ్ లో మూవీస్ చేస్తూ వస్తున్నాడు. స్టార్ హీరోతో సరైన మూవీ పడితే సందీప్ రెడ్డి వంగా రేంజ్ లో అజయ్ భూపతి పేరు కూడా టాలీవుడ్ లో మార్మోగిపోయేది అని అతని శైలి ఇష్టపడేవారు అంటున్నారు.అయితే టాలీవుడ్ లో స్టార్ హీరోలు అందరూ బిజీగా ఉండటంతో అజయ్ భూపతి వారితో మూవీస్ చేయడం ఆలస్యం అవుతోంది. ఇదిలా ఉంటే ధృవ్ విక్రమ్ ప్రస్తుతం మారి సెల్వరాజ్ దర్శకత్వంలో 'బిసన్' అనే మూవీ చేస్తున్నాడు. యాక్షన్ బ్యాక్ డ్రాప్ కథతో ఈ సినిమా తెరకెక్కుతోంది. అనుపమ పరమేశ్వరన్ ఈ చిత్రంలో ధృవ్ విక్రమ్ కి జోడీగా నటిస్తోంది.

## సూపర్‌స్టార్ మూవీ ఏడాది ఎదురు చూపులకు తెర!



మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ హీరోగా నటించిన సినిమాలు బ్యాక్ టు బ్యాక్ ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. మరికొన్ని సినిమాలు విడుదలకు సిద్ధం అవుతున్నాయి. కానీ ఆయన దర్శకత్వంలో రూపొందిన పిల్లల మూవీ 'బరోజ్' మాత్రం విడుదలకు నోచుకోవడం లేదు. గత ఏడాదిలో ఈ సినిమాను విడుదల చేయాల్సి ఉంది. షూటింగ్ పూర్తి చేసుకుని, పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ సైతం పూర్తి అయిన బరోజ్ సినిమా విడుదల విషయంలో ఏదో ఒక అడ్డంకి తగులుతూనే ఉంది. మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో నటించి స్వీయ దర్శకత్వంలో రూపొందించిన ఈ సినిమాను ఎట్టకేలకు ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు డేట్ ఫిక్స్ చేశారు. క్రిస్మస్ కానుకగా బరోజ్ రాబోతుందనే ప్రకటన వచ్చింది.సూపర్ స్టార్ మూవీ కావడంతో బరోజ్ కి అన్ని వర్గాల నుంచి మంచి స్పందన దక్కే అవకాశం ఉంది. పిల్లల మూవీ అయినా పెద్ద వారు చూసే ఎలిమెంట్స్ ఉన్నాయని, పిల్లలు, పెద్దలు అంతా బరోజ్ సినిమాను ఎంజాయ్ చేస్తారని అంతా భావిస్తున్నారు. మోహన్‌లాల్ దర్శకత్వంలో భారీ బడ్జెట్‌తో రూపొందిన బరోజ్ సినిమాకు ఉన్న అడ్డంకులు అన్నీ తొలగి పోవడంతో డిసెంబర్‌లో క్రిస్మస్ కానుకగా విడుదల చేయడం కన్ఫర్మ్ అయింది. కేరళ తో పాటు ఓవర్సీస్లో ఈ సినిమాని భారీ ఎత్తున విడుదల చేయాలని నిర్మాతలు భావిస్తున్నారు.జిజో పున్నూస్ రచించిన బరోజ్ : గార్డియన్ ఆఫ్ ది గామాస్ ట్రెజర్ నవల ఆధారంగా 'బరోజ్' సినిమాను మోహన్‌లాల్ రూపొందించారు. ఈ సినిమాలో మోహన్‌లాల్ లుక్‌తో పాటు పాత్ర వైవిధ్యభరితంగా ఉంటుంది. ఇప్పటికే విడుదల అయిన పోస్టర్స్, టీజర్ సినిమాపై అంచనాలు పెంచాయి. పిల్లల సినిమా అయినా గ్రాఫిక్స్ కోసం ఎక్కువగా ఖర్చు చేయడం జరిగిందట. డిసెంబర్ 19న విడుదల కాబోతున్న ఈ సినిమా కోసం మలయాళ సినిమాలు సైడ్ ఇవ్వనున్నాయి. అంతకు ముందు రిలీజ్ డేట్ అనుకున్న సినిమాలు సైతం తప్పుకున్నాయని తెలుస్తోంది.ఈ సినిమాను ఆశీర్వాద్ సినిమాస్ బ్యానర్ పై ఆంటోనీ పెరుంబవూర్ నిర్మించారు. మోహన్‌లాల్ ను బరోజ్ పాత్రలో చూడబోతున్నాం. మాయ, సీజన్, తుహిన్ మీనన్, గురు సోమ సుందరం వంటి ప్రముఖ మలయాళ నటీనటులు ఈ సినిమాలో కీలక పాత్రలో కనిపించబోతున్నారు. మొదట మలయాళంలో ఈ సినిమాను విడుదల చేసి, వచ్చిన టాక్ ను బట్టి అన్ని భాషల ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే ఉద్దేశంతో మేకర్స్ ఉన్నట్లు సమాచారం అందుతోంది. మోహన్ లాల్ ఒక వైపు భారీ యాక్షన్ సినిమాలు చేస్తూ మరో వైపు ఇలా పిల్లల సినిమాలు చేయడం అభినందనీయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఈ సినిమా హిట్ అయితే మోహన్‌లాల్ నుంచి మరిన్ని వైవిధ్యభరిత సినిమాలు వస్తాయనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

## ప్రశాంత్ నీల్ కోసం తారక్ స్పెషల్ ఎక్సర్ సైజు లేవా?



ప్రశాంత్ నీల్ సినిమాలోహీరోలు ఎలా లుక్ ఎలా ఉ ంటుంది? వాళ్ల పాత్రల తీరు ఎలా ఉంటుందన్నది చెప్పాల్సిన పనిలేదు. కేజీఎఫ్ లో యశ్...సలార్ లో ప్రభాస్ ఏ రేంజ్ లో హైలైట్ అయ్యారో తెలిసిందే. హీరో ఎలివేషన్ సన్నివేశా లతో సినిమా సగం సక్సెస్ అయిపోయింది. అయితే ఆ లు క్ కోసం హీరోలు కొంత కసరత్తు చేసారు. ప్రాజెక్ట్ ప్రారంభం కావడానికి ప్రత్యేకంగా మేకోవర్ అయ్యారు. అందుకు అవసరమైన టీమ్ ని ప్రశాంత్ నీల్ వాళ్లిద్దరికీ అందిచాడు.కానీ యంగ్ టైగర్ ఎన్టీఆర్ విషయంలో మాత్రం ఇంకా ఎలాంటి అప్ డేట్ రాలేదు. ఈ కాంబినేషన్ లో సినిమా నవంబర్ నుంచి మొదలువుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే స్క్రిప్ట్ సహా సర్వం సిద్ధం చేసుకుని నీల్ రెడీగా ఉన్నాడు. నవంబర్ లో రెగ్యులర్ షూటింగ్ మొదలవుతుంది. అయితే ఈ షూట్ ఎన్టీఆర్ పాల్గొనడు. ఆయన లేని సన్నివేశాలు తెరకెక్కిస్తారు. తారక్ మాత్రం జనవరి నుంచి షూట్ కి హాజరవుతారు.మరి ఈ సినిమా కోసం తారక్ స్పెషల్ ట్రైనింగ్ ఏం లేదా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తుంది. ఇంతవరకూ తారక్ మేకోవర్ అవుతున్నట్లు ఎక్కడా చిన్న వార్త కూడా రాలేదు. జనవరి నుంచి షూట్ కి హాజరవుతాను అన్న విషయాన్ని మాత్రం తారక్ స్వయంగా రివీల్ చేసారు. అంతకు మించి తారక్ లుక్ పరంగా ఏవైనా మార్పులు చేయాల్సి వస్తోందా? కథ ఇలా ఉండబోతుంది? అని గానీ ఎక్కడా నీల్ గానీ, తారక్ గానీ లీక్ చేయలేదు. సాధారణంగా అభిమానులకు చిన్నపాటి హింట్ లు ఇవ్వడం తారక్ కి అలవాటు.కానీ ఈ సినిమా విషయంలో ఎలాంటి లీక్ ఇవ్వలేదు. తారక్ పాత్రకి సంబంధించి సోషల్ మీడియాలో కూడా ఎలాంటి గెస్సింగ్స్ సైతం తెరపైకి రావడం లేదు. దీనిపై క్లారిటీ రావాలంటే నవంబర్ లో షూట్ మొదలైతే? ఏదైనా కొత్త విషయం తెలిసే అవకాశం ఉంటుంది.

## చిలిపిగా మృణాల్ గ్లామర్ మెరుపులు..



టాలీవుడ్ అందాల తార మృణాల్ ఠాకూర్ ఎలాంటి డ్రెస్ వేసినా కూడా ఆ డ్రెస్సుకే అందం వస్తుంది. ఆ తరహాలో అమ్మడు స్టిల్స్ ఇస్తుంటుంది. ఇక ఇటీవల విడుదల చేసిన ఫోటోషూట్ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తన కాఫీ టైమ్ గురించి చెబుతూ ఒక క్యాప్షన్ కూడా ఇచ్చింది. ఈ ఫొటోలు నెటిజన్లని ఆకట్టుకుంటున్నాయి. తన శైలి, హావభావాలు, నవ్వు, బాడీ లాంగ్వేజ్ తో కట్టిపడేస్తున్న మృణాల్ ఠాకూర్, ఫోటోషూట్‌లో చక్కగా మెరిసిపోతోంది.ఈ ఫొటోలో మృణాల్ ఠాకూర్ తాను చదివే పుస్తకాన్ని చేతిలో పట్టుకొని, అందమైన జ్యువెలరీని ధరించి కనిపిస్తోంది. గౌరీ అండ్ నైనిక డిజైన్ చేసిన డ్రెస్ ఆమె అందాన్ని మరింతగా హైలైట్ చేస్తోంది. అంతేకాకుండా, ఈ ఫోటోషూట్‌లో ఆమె చేతిలో టీ కప్పుతో ఉన్న పోజ్ కూడా కాఫీ బ్రేక్ యొక్క సింప్లిసిటీని ప్రతిబింబిస్తోంది. మేకప్ ఆర్టిస్ట్ మిస్ బ్లెండర్ మరియు హెయిర్ స్టైలిస్ట్ దీపాలీ దీటా ఈ లుక్‌లో ఆమెను మరింత అందంగా తీర్చిదిద్దారు.ఈ ఫోటోల్లో మృణాల్ ఠాకూర్, క్లాసిక్ లుక్‌తో అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ ఫోటోషూట్ కోసం ఆమె ఇచ్చిన పాజిటివ్ ఎక్స్‌ప్రెషన్ నెటిజన్ల నుంచి ఫుల్ మార్క్స్ తెచ్చుకుంటోంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ ఫోటోలు 5 లక్షల 18 వేలకుపైగా లైకులు పొందాయి. మృణాల్ సోషల్ మీడియాలో ఎంత యాక్టివ్‌గా ఉంటుంది. ఇక తన అభిమానులకు ఎప్పటికప్పుడు కొత్త లుక్స్‌తో ఎలా కనెక్ట్ అవుతుందో ఈ ఫోటోలు నిరూపిస్తున్నాయి.ప్రస్తుతం మృణాల్ ఠాకూర్ టాలీవుడ్, బాలీవుడ్‌లో పలు ప్రాజెక్టులలో బిజీగా ఉంది. గతంలో 'సీతారామం'తో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన మృణాల్, ఇప్పుడు మరికొన్ని కంటెంట్ ఉన్న సినిమాలను లైన్ లో పెట్టింది. అలాగే తమిళంతో కూడా ఒక రెండు సినిమాలు చేయబోతోంది. మరి ఆ సినిమాలు అమ్మడికి ఎలాంటి క్రేజ్ తీసుకు వస్తాయో చూడాలి.

## వింటర్ స్టైల్‌లో అదరగొట్టిన నేషనల్ క్రష్!

స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న సోషల్ మీడియాలో తన గ్లామర్ తో ఎప్పటికప్పుడు హాట్ టాపిక్ గా నిలుస్తూ ఉంటుంది. రీసెంట్ గా ఆమె చేసిన ఫోటోషూట్ మరోసారి అందర్నీ ఆకట్టుకుంది. రష్మిక తన ఇన్‌స్టాగ్రామ్‌లో %ాఅట్ంబఖ్షి ఎఅస్త్రవతీ౼ాబ్బఎఅ ఔఱత్వతీ% 2024 కలెక్షన్‌ను ప్రదర్శిస్తూ కొన్ని అద్భుతమైన ఫోటోలను పోస్ట్ చేసింది. ఈ ఫోటోలలో రష్మిక నగర వాతావరణంలో వింటర్ వేర్‌ను సరిగ్గా ప్రదర్శిస్తూ స్టన్నింగ్ లుక్స్ లో కనిపిస్తోంది.ఫోటోషూట్‌లో భాగంగా, రష్మిక టాప్ నాట్ లో జుట్టు సర్దుకుని, చలికాలం ఫ్యాషన్ అవుట్‌ఫిట్స్‌లో దర్శనమిచ్చింది. ఒక ఫోటోలో బ్లాక్ జాకెట్ ధరించి, ఆకర్షణీయమైన పోజ్ లో నిలబడిన రష్మిక ఆ లుక్‌కి మరో సొగసును తీసుకొచ్చింది. మరో ఫోటోలో ఆమె పర్ఫెక్ట్ టోన్ మేకప్‌తో సహజత్వం కనబరిచింది. రష్మిక తన ఫ్యాషన్ సెన్స్‌తో మామూలుగా ఉండదు అని మరోసారి ప్రూవ్ చేసింది.రష్మిక సినిమాల విషయానికొస్తే, ప్రస్తుతం ఆమె చేతి నిండా పలు భారీ ప్రాజెక్టులు ఉన్నాయి. బాలీవుడ్‌లో విక్కీ కౌశల్ సరసన 'చావా' సినిమాలో నటిస్తోంది. అదే విధంగా, శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'కుబేర' అనే సినిమాతో బిజీగా ఉంది. వీటితో పాటు 'గర్ల్‌ఫ్రెండ్' మూవీలో దీక్షిత్ శెట్టితో స్క్రీన్ షేర్ చేసుకుంటోంది. ఇవి కాకుండా, టాలీవుడ్‌లో అద్భుతమైన విజయం సాధించిన 'పుష్ప' సీక్వెల్ 'పుష్ప 2' లో శ్రీవల్లిగా రష్మిక మరోసారి అలరించనుంది.రష్మిక కెరీర్‌లో మొదటగా కన్నడ సినిమాలతో నటన మొదలుపెట్టినా, తెలుగులో ఆమెకు వచ్చిన గుర్తింపు అంతా ఇంతా కాదు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com